quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక

EDITOR : GILLALA BUCHI REDDY | మల్కాజిగిరి | సంపుటి : 1 సంచిక : 229 | శనివారం, మే 11 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

విలేకరులు కావలెను

పత్రిక ప్రారంభించిన అనతికాలంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన క్విక్ టుడే తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణలోని అన్ని జిల్లాలకు స్టాప్ రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన వారికి మాత్రమే ప్రాధాన్యం.

తగిన గౌరవ వేతనం ఇవ్వబడును.

వివరాలకు వెంటనే సంప్రదించగలరు 8886460073 8125972476

www.quicktodaynews.com క్విక్ టుడే తెలుగు దినపత్రిక




## పదేళ్లుగా దోచుకున్న బీఆర్ఎస్

- ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటోంది
- బిఆర్ఎస్ బాటలోనే నడుస్తున్న కాంగ్రెస్
- కృష్ణా, తుంగభద్రలు పారుతున్నా నీటి కరువే
- పాలమూరు బిడ్డలు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం దారుణం
- టుక్‌డేటుక్‌డే గ్యాంగ్‌తో దేశానికి ప్రమాదం
- దేశహితం కోసం బిజెపిని గెలిపించాలి
- నారాయణపేట సభలో ప్రధాని మోడీ పిలుపు

**నారాయణపేట,మే10(క్విక్ టుడే) :** పదేళ్లుగా తెలంగాణను బీఆర్ఎస్ దోచుకుంటే.. ఇప్పుడు కాంగ్రెస్ దోచుకుంటుందని ప్రధాని మోదీ చెప్పారు. గడిచిన పదేళ్లలో తెలంగాణకు ఇచ్చిన లక్షల కోట్లు బీఆర్ఎస్ జేబులు నింపుకుందని ప్రధాని మోదీ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా నారాయణపేటలో నిర్వహించిన బహిరంగ సభలో మోదీ ప్రసంగించారు. 'నా పాలమూరు సోదర, సోదరీమణులకు హృదయ పూర్వక నమస్కారాలు. జోగులాంబ తల్లి పాదాలకు నమస్కరిస్తున్నా అంటూ తెలుగులో మోదీ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. ఎన్నో కష్టాలకు ఓర్చి తనను ఆశీర్వదించేందుకు వచ్చిన కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలిపారు. బీఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ కూడా తెలంగాణను లూటీ చేస్తుందన్నారు. టుక్‌డే టుక్‌డే గ్యాంగ్ అంతా కలసి వస్తున్నారని ప్రధాని మోడీ ఇండియా కూటమిపై ఘాటు విమర్శలు చేశారు. వీరిని నమ్మకుంటే దేశం ముక్కలయినా పట్టించుకోరని అన్నారు. మోదీ గ్యారంటీ అంటే అభివృద్ధి, భద్రతకు గ్యారంటీ అన్నారు ప్రధాని మోదీ. నా గ్యారంటీలు అన్నీ గ్యారంటీగా అమలవుతాయన్నారు. మోదీ గ్యారంటీ అంటే అన్ని వర్గాల అభివృద్ధికి గ్యారంటీ అన్నారు. పదేళ్లలో దేశం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గత పదేళ్లలో తెలంగాణకు కేంద్రం రూ.లక్షల కోట్లు ఇచ్చిందని, ఆ నిధులన్నీ అవినీతి ఏటీఎంలోకి మిగతా 4లో...

## రేవంత్ సర్కార్‌కు ఐదేళ్ల గ్యారెంటీ

- అయనను టచ్ చేసే వారు ఎవ్వరూ లేరు
- ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం
- మీడియా సమావేశంలో మల్లికార్జున ఖర్గే



**హైదరాబాద్,మే10(క్విక్ టుడే) :** తెలంగాణలో రేవంత్ సర్కార్ ఐదేళ్లు ఉంటుందని, ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే అన్నారు. రేవంత్ సర్కార్‌ను ఎవరూ టచ్ చేయలేరని అన్నారు. హైదరాబాద్ లోని తాజ్ కృష్ణ హోటల్ లో మీడియాతో మాట్లాడిన ఆయన.. రేవంత్ సర్కార్ ను టచ్ చేసే శక్తి ఎవ్వరికీ లేదని చెప్పారు. దేశంలో తాము ఓట్లకోసం రాజకీయం చెయ్యబోమన్నారు. అంబానీ,ఆదానీలతో మోదీ దోస్తానా అందరికీ తెలుసు.. వాళ్ల ఫ్లైట్లలో ఎవరెవరు తిరిగారో ప్రజలకు తెలుసని అన్నారు. పబ్లిక్ సెక్టార్ లోని ఆస్తులను ఆదానీ, అంబానీలకు మోదీ కట్టబెట్టారని ఆరోపించారు. మిగతా 4లో...

## నేనిప్పడు రాజకీయాల్లో లేను



- పిఠాపురంలో ప్రచారానికి వెళ్లడం లేదు
- పవన్ కళ్యాణ్ వెనక మా ఫ్యామిలీ అంతా ఉంది
- ఎంజిఆర్‌కు లాగే ఎన్టీఆర్‌కు కూడా భారతరత్న రావాలి
- మీడియాతో నటుడు చిరంజీవి

**హైదరాబాద్,మే10(క్విక్ టుడే) :** ఏపీలో అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల కౌంట్ డౌన్ స్టార్ట్ అయ్యింది. ఎన్నికలకు మరో మూడు రోజుల సమయం మాత్రమే ఉన్న క్రమంలో నేతలంతా ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. రాష్ట్రమంతా నెలకొన్న రాజకీయ వేడి ఒక ఎత్తైతే, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గంలో రాజకీయ వేడి మరో రేంజ్ లో ఉంది. గత ఎన్నికల్లో రెండు చోట్ల పోటీ చేసి ఓడిపోయిన పవన్, ఈసారి ఎలా అయినా గెలిచి తీరాలన్న కసితో ఉన్నారు. పవన్ కళ్యాణ్ కు మెగా ఫ్యామిలీ నుండి మాత్రమే కాకుండా టాలీవుడ్ నుండి పెద్ద పెద్ద ఎత్తున మద్దతు లభిస్తోంది. ఇప్పటికే వరుణ్ తేజ్, సాయిధరమ్ తేజ్ వంటి మెగా హీరోలు పిఠాపురంలో పవన్ తరఫున ప్రచారం నిర్వహించగా చిరంజీవి కూడా పవన్ మద్దతుగా వీడియో రిలీజ్ చేశారు.

మిగతా 4లో...

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పాలమూరు నిర్లక్ష్యం

- కెసిఆర్ ధనదాహానికి పాలమూరు-రంగారెడ్డి బలి - పదేళ్లు అధికారంలో ఉన్నా పనులు చేపట్టని ప్రభుత్వం
- మోడీ వస్తే రాజ్యాంగం రద్దు..రిజర్వేషన్లు ఔట్ - పాలమూరు ప్రచారంలో రేవంత్ రెడ్డి విమర్శలు



**మహబూబ్‌నగర్,మే10(క్విక్ టుడే) :** పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పాలమూరు నిర్లక్ష్యానికి గురైందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. పాలమూరు -రంగారెడ్డి ప్రాజెక్టు కేసీఆర్ ధన దాహానికి బలైందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక 4వేల కోట్లతో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సిద్ధమైందన్నారు. కొంత కాలంగా పెండింగ్‌లో కృష్ణా, వికారాబాద్ రైల్వే లైన్ పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టామన్నారు. పాలమూరు జిల్లా అభివృద్ధిని అడ్డుకునేందుకు ఈ ప్రాంత నేతలు కొందరు ప్రయత్నిస్తున్నారన్నారు. ఇక్కడి నేతలు ఢిల్లీ సుల్తానులకు బానిసలై పాలమూరు ప్రాజెక్టుకు జాతీయ హోదా, పాలమూరుకు రైలు రాకను అడ్డుకుంటున్నారని అన్నారు. పాలమూరు అభివృద్ధికి కృషి చేస్తుంటే కొందరు ఇంటి దొంగలే కాంగ్రెస్ ను అడ్డుకునేందుకు బొడ్డున కత్తి పెట్టుకుని తిరుగుతున్నారని అన్నారు. ప్రధాని మోదీ మనమీద దండయాత్ర చేస్తున్నాడని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. మోదీ లక్ష్యం రాజ్యాంగం మార్చడం, రిజర్వేషన్లు రద్దు చేయడమే..బీజేపీకి ఓటువేస్తే ..రిజర్వేషన్లను రద్దు చేయాలని తీర్పు ఇచ్చినట్లే అన్నారు. బీజేపీ గెలిస్తే మతాల మధ్య చిచ్చు.. మనుషుల మధ్య పంచాయతీ మిగతా 4లో...

## లోక్‌సభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

- పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు
- హైదరాబాద్ ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్

**హైదరాబాద్,మే10(క్విక్ టుడే) :** లోక్‌సభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయని హైదరాబాద్ ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ తెలిపారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. ఎన్నికలకు ముందు చేయాల్సిన అన్ని పనులు పూర్తి చేశామన్నారు. పోస్టల్ బ్యాలెట్‌కు చాలా మంచి స్పందన వచ్చిందని... 14,000 మంది

మిగతా 4లో...

## తెరుచుకున్న జ్యోతిర్లింగ క్షేత్రం కేదారనాథ్

- మిన్నంటిన హరహర మహదేవ్ నినాదాలు
- తొలిదర్శనం చేసుకున్న సీఎం పుష్కర్ సింగ్ ధామి



వివరాలు 4లో

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ

ఎదురుకాల్పుల్లో అయిదుగురు మావోయిస్టులు మృతి



**రాయ్‌పుర్,మే10(క్విక్ టుడే) :** ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ తగిలింది. బీజాపుర్ జిల్లాలో భద్రతా బలగాలతో జరిగిన ఎదురుకాల్పుల్లో అయిదుగురు మావోయిస్టులు మృతి చెందారు. పోలీసుల వివరాల ప్రకారం.. గంగలూర్ మిగతా 4లో...

## కట్టు కథలతో అల్లిన స్టోరీ ఢిల్లీ ఎక్సైజ్ కేస్

- ఇంటర్వ్యూలో కెటిఆర్



**హైదరాబాద్,మే10(క్విక్ టుడే) :** కేవలం ఊహాజనిత కట్టుకథలతో అల్లిన ఒక స్టోరీ ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఏఎన్ఐ ఇంటర్వ్యూలో కేటీఆర్ మిగతా 4లో...

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఊరట

- లిక్కర్ స్కామ్ కేసులో సుప్రీం బెయిల్
- జూన్ 1వరకు బెయిల్ మంజూరు చేస్తూ ఆదేశాలు
- జూన్ 2న తిరిగి లొంగిపోవాలని సూచన
- ఇదే కేసులో కవితకు దక్కని బెయిల్ ఊరట
- కేసును 24కు వాయిదా వేసిన ఢిల్లీ హైకోర్టు



**న్యూఢిల్లీ,మే10(క్విక్ టుడే) :**లిక్కర్ స్కాం కేసులో అరెస్టై తీహార్ జైల్లో ఉన్న ఢిల్లీ సీఎం కేజీ్రవాల్ కు సుప్రీమ్ కోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది జూన్ 1వరకు బెయిల్ మంజూరు చేస్తూ సుప్రీం కోర్టు తీర్పు వెల్లడించింది. మిగతా 4లో...

# భువనగిరిలో సిపిఎం గెలుపు పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగు





**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 10. (క్విక్ టుడే ) :** 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో సిపిఎం అభ్యర్థి మహమ్మద్ జహంగీర్ గెలుపు అణగారిన పేద ప్రజల బతుకులకు వెలుగు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ జిల్లా కమిటీ సభ్యులు దండెంపల్లి సత్తయ్య మండల కార్యదర్శి పెంజర్ల సైదులు అన్నారు. శుక్రవారం కలిమెర, నారేగూడెం, దుగినెల్లి గ్రామంలో ఉపాధి హామీ పని ప్రదేశాలకు వెళ్లి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజల పైన పెను భారాలు మోపుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేసే పార్టీలను ఓడించాలని అన్నారు. 30 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉంటూ ప్రజల కోసం శ్రమిస్తున్న మహమ్మద్ జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. పేదల కు ఉపాధి కల్పించిన పార్టీ సిపిఎం అని ఉపాధి హామీ చట్టాన్ని పార్లమెంట్లో తీసుకు వచ్చిందని అన్నారు. భవిష్యత్తులో నూటికి 90 శాతం ఉన్న పేదల హక్కులకై నిరంతరం ఉద్యమాలు పోరాటాలునిర్వహిస్తామని ,విద్య ,వైద్యం ,ఇల్లు, భూమి, వసతి సంక్షేమంకై అహర్నిశలు కృషి చేస్తారని తెలిపారు. ఎన్నికలలో బిజెపి టి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీలను ఓడించి సిపిఎం ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు జాల రమేష్, మురారి మోహన్, ఉడుగుంట్ల రామకృష్ణ, మాజీ సర్పంచ్ పున్న ఆగయ్య, కర్నాటి రాములు, ముస్కు రవీందర్, పుదోటి నరహరి, గద్దపాటి ఎల్లయ్య, ఎన్నమల్ల ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కంచర్ల కృష్ణారెడ్డి 54వ పుట్టినరోజు వేడుకలు



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 10. (క్విక్ టుడే) :** బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి 54వ జన్మదినోత్సవం సందర్భంగా కంచర్ల భూపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో... పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేక్ కట్ చేసారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కృష్ణారెడ్డి ని పూలమాలలు శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కంచర్ల కృష్ణారెడ్డి వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ. పార్లమెంటు ఎన్నికలలో తనను గెలిపించి కేసీఆర్ కి కానుక గా అందివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ వేడుకల్లో మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ లు చీరా పంకజ్ యాదవ్, బొర్ర సుధాకర్, గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షులు రేగట్టే మల్లికార్జున రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వంగాల సహదేవరెడ్డి, నారబోయిన బిక్షం,కంచనపల్లి రవీందర్రావు..పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్, కనగల్ నల్గొండ మండల పార్టీ అధ్యక్షులు,అయితగోని యాదయ్య, దేప వెంకట్ రెడ్డి,కౌన్సిలర్ మారగోని గణేష్,గున్ రెడ్డి యుగంధర్ రెడ్డి, మాజీ జడ్పిటిసిలు, తుమ్మల లింగస్వామి పాలకూరి యాదయ్య, రావుల శ్రీనివాసరెడ్డి, సుంకిరెడ్డి వెంకటరెడ్డి, దొడ్డి రమేష్..గంజి రాజేందర్ మిరియాల స్వామి, సిరాజ్,ఎజాజ్, డి రామ్ రెడ్డి,రవీంద్ర చారి..తదితరులు పాల్గొన్నారు.

# దొంగ హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ది చెబుదాం

### బీజేపీ నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్



**నల్లగొండ జిల్లా ప్రతినిధి. మే 10. (క్విక్ టుడే ) :** నల్లగొండ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి శానంపూడి సైది రెడ్డి గెలుపు కోసం బిజెపి నల్లగొండ పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ పట్టణంలోని 8,9వ వార్డులలో గడప గడపు వెళ్లి శుక్రవారం ప్రచారం నిర్వహించారు. నల్లగొండ పార్లమెంటు జిల్లా కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ 10ఏళ్లలో చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను గడప గడపకు వివరించి కమలం పువ్వు పై ఓటు వేసి ముచ్చగా మూడవసారి నరేంద్ర మోడీని ని ప్రధానిని చేయాలని కోరారు. గత ఎన్నికల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్దపు హామీలతో అధికారం లోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్న ఇప్పటికి ఏ ఒక్క హామీ కూడా నెరవేర్చలేని అసమర్థ ముఖ్య మంత్రికి ఓటు ద్వారా తగిన బుద్ది చెప్పాలని కోరారు. ఓట్ల కోసం కాంగ్రెస్ వాళ్లు వస్తే ఇచ్చిన హామీలపై ఎక్కడి కక్కడ నిలదీయాలని అన్నారు. 400 వందల సీట్లతో నరేంద్ర మోడీ ముచ్చగా మూడవసారి అధికారంలోకి రానున్నట్లు తెలిపారు. నల్లగొండ పార్లమెంట్ అభివృద్ధి చెందాలంటే శానంపూడి సైది రెడ్డి తో మాత్రమే సాధ్యం అని అన్నారు. ప్రతి ఒక్కరు ఆలోచన చేసి కమల పువ్వు పై ఓటు వేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరిలో సిపిఎం గెలుపు పేద ప్రజల బతుకుల్లో వెలుగు

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున



**నల్లగొండ జిల్లా ప్రతినిధి.మే 10.(క్విక్ టుడే ) :** 13న జరిగే పార్లమెంటు ఎన్నికలలో సిపిఎం అభ్యర్థి మహమ్మద్ జాంగిర్ గెలుపు అనగారిన పేద ప్రజల బతుకులు వెలుగు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు శుక్రవారం మర్రిగూడ మండలం ఇందుర్తి గ్రామంలో ప్రచారం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయకుండా ప్రజల పైన పెను భారాలు మోపుతూ దేశాన్ని విచ్ఛిన్నం చేసే పార్టీలను ఓడించాలని అన్నారు. 30 ఏళ్లుగా ప్రజా జీవితంలో ఉంటూ ప్రజల కోసం శ్రమిస్తున్న మహమ్మద్ జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపైన అత్యధిక ఓట్లు వేసి గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. పేదల కు ఉపాధి కల్పించిన పార్టీ సిపిఎం అని ఉపాధి హామీ చట్టాన్ని పార్లమెంట్లో తీసుకువచ్చిందని అన్నారు. భవిష్యత్తులో నూటికి 90 శాతం ఉన్న పేదల హక్కులకై నిరంతరం ఉద్యమాలు పోరాటాలు నిర్వహిస్తామని విద్య వైద్యం ఇల్లు భూమి వసతి సంక్షేమంకై అహర్నిశలు కృషి చేస్తారని తెలిపారు. ఎన్నికలలో బిజెపి టి ఆర్ ఎస్ కాంగ్రెస్ పార్టీలను ఓడించి సిపిఎం ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య,గిరి, వెంకటయ్య, ఏర్పుల దుర్గమ్మ, దొడ్డి అనిత,సేపూరి మమత, సైదమ్మ,రాధిక గుల్లి, సుగుణమ్మ,గుయ్యని రాధిక, తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ అండతో చెరువులనే దోచేస్తున్నారు

### ఇటుక బట్టీలకు యాదేశ్చగా చెరువుల్లో మట్టి తరలింపు

### సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం

**చెన్నూర్, మే 09, క్విక్ టుడే న్యూస్ :** అక్రమ ఇటుక బట్టీలు నిర్వహించడమే కాకుండా చెరువుల్లో మట్టిని సైతం ఎలాంటి అనుమతులు లేకుండానే దోచేసుసుకుంటున్నారు. అధికార పార్టీ అండదండలతో పట్టణానికి చెందిన కొందరు వ్యక్తులు లంబడిపల్లి గ్రామ సమీపంలో గల






మలవేన కుంట నుండి రాత్రి వేళల్లో జేసీబీల ద్వారా మట్టి తవ్వకాలు నిర్వహిస్తూ, ట్రాక్టర్ల ద్వారా సమీపంలోని ఇటుక బట్టీకి తరలిస్తూ లక్షలాది రూపాయలు సొమ్ము చేసుకుంటున్నారు. ఇటుక బట్టీ నిర్వాహకుడి కుమారుడు ఓ ప్రభుత్వ ఉద్యోగి కాగా అక్రమ ఇటుక బట్టీని అడ్డుకోవాల్సిన అధికారులు సైతం మామూలుగానే తీసుకుంటున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేని ఇటుక బట్టీలు నిర్వహిస్తూనే సమీప చెరువులోని మట్టిని అక్రమంగా తరలిస్తున్నారనే విషయాన్ని అధికారులకు సమాచారం అందించినప్పటికీ వారు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటుక బట్టీలు కాల్చే క్రమంలో వాటి నుండి. వెలుపడే విషపూరితమైన పొగ కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురి అయ్యే ప్రమాదం పొంచి ఉన్న నేపథ్యంలో జనావాస ప్రాంతాలకు దాదాపు 5కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయాల్సి ఉండగా, బట్టి నిబంధనను భేఖతర్ చేసి లంబడిపల్లి గ్రామానికి కూతవేటు దూరంలోనే నిర్వహిస్తుండగా, ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చెరువు నుండి చేపడుతున్న మట్టి తవ్వకాలకు అడ్డుకట్ట వేసి, అక్రమంగా నిర్వహిస్తున్న ఇటుక బట్టీలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# కెసిఆర్ కలుగులో ఎలుక లాంటి వాడు

### కరీంనగర్ ఎంపి బండి సంజయ్ విమర్శలు

**కరీంనగర్,మే10:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మోసపుమాటలు నమ్మవద్దని బీజేపీ ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ తెలిపారు. కేసీఆర్ కలుగులో ఎలుక లాంటివాడని.. పెద్ద బ్లాక్ మెయిలర్ అని విమర్శించారు. కేసీఆర్ ఒక వేస్ట్ ఫెల్లో ఆఫ్ ఇండియా అని విమర్శించారు. కేసీఆర్ వేల కోట్లు దోచుకున్నాడని.. ఆయనేమైనా సుద్ద పూసా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కంటే పెద్ద బ్లాక్ మెయిలర్ ఉంటాడా.. ఆయన మగాడైతే సరిహద్దుల్లోకి వెళ్లి పుల్వామాపై మాట్లాడాలంటూ సవాల్ విసిరారు. పుల్వామా ఘటనపై మాట్లాడితే కేసీఆర్‌ను కాల్చి పడేస్తారన్నారు. దేశాన్ని కేసీఆర్ అవమానిస్తున్నారన్నారు. 'కరీంనగర్‌లో వినోద్ గెలిస్తే.. నేను రాజకీయ సన్యాసం తీసుకుంటా.. నేను గెలిస్తే నువ్వు రాజకీయ సన్యాసం తీసుకుంటావా? అంటూ కేసీఆర్‌కు బండి సంజయ్ సవాల్ విసిరారు.

PLOTS FOR SALE



JANAGAON TOWN
SRI SAI RAM VENTURE
జనగామ జిల్లా కేంద్రం.. నర్మెట్ట రోడ్
చదరపు గజం రూ.4500 -6500
99592 02369

PVR CONSTRUCTIONS
HOUSE FOR SALE



INDEPENDENT HOUSE
EAST - 167 SQ. YADS & WEST - 156 SQ. YADS
NEAR JODIMETLA X ROAD,
WARANGAL HIGHWAY, HYDERABAD
9885119830
7013672656
8106654775

PLOTS FOR SALE
JANAGAON TOWN
HANUMAKONDA ROAD
78930 45646
96769 74480

జన్మదిన, వివాహ
పదవీ విరమణ
శుభాకాంక్షలు

ఉద్యోగం, వ్యాపారం
రియల్ ఎస్టేట్
బహిరంగ ప్రకటనలు

జయంతి, వర్ధంతి
శ్రద్ధాంజలి, నిర్యాణము
అన్ని రకాల ప్రకటనల కోసం సంప్రదించండి
88864 60073
81259 72476

(మొదటి పేజీ తరువాయి)

## ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌కు ఊరట

దీంతో సార్వత్రిక ఎన్నికల వేళ కేజీవ్రాల్‌కు ఊరట లభించిందని చెప్పాలి. అయితే కవితకు మాత్రం బెయిల్ దక్కలేదు. ఈ క్రమంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు కూడా కేజ్రీవాల్‌కు అనుమతిస్తూ సుప్రీమ్ కోర్టు నిర్ణయం తీసుకుంది. గతంలో రౌస్ అవెన్యూ కోర్టు కేజీవ్రాల్ బెయిల్ పిటిషన్ ను కొట్టివేయగా కేజీవ్రాల్ సుప్రీమ్ కోర్టును ఆశ్రయించారు. పిటిషన్ పై విచారణ జరిపిన ధర్మాసనం శుక్రవారం బెయిల్ మంజూరు చేస్తూ తీర్పునిచ్చింది. అయితే, జూన్ 2న మళ్ళీ కోర్టులో సరెండర్ కావాలని ఆదేశించింది. కాగా, కేజీవ్రాల్ జూన్ 5వరకు బెయిల్ ఇవ్వాలని కోరారు. కేజీవ్రాల్ అరెస్ట్ అయిన 50రోజుల తర్వాత బెయిల్ మంజూరైంది. దీంతో ఆప్ పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది. సుప్రీమ్ నిర్ణయం పట్ల ఢిల్లీ మేయర్ హర్షం వ్యక్తం చేశారు. ఇకపోతే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్ పై ఢిల్లీ హైకోర్టులో విచారణ జరిగింది. విచారణ సందర్భంగా ఢిల్లీ హైకోర్టు ఈడీకి నోటీసులు జారీ చేసింది. దీనిపై మే 24న సమగ్ర విచారణ జరుపుతామని వాయిదా వేసింది. సిబిఐ కేసులో కవిత ఢిల్లీ హైకోర్టులో బెయిల్ పిటిషన్‌ను కూడా దాఖలు చేశారు. ఇది మే 13న విచారణకు వచ్చే అవకాశం ఉంది. జ్యూడిషియల్ కస్టడీలో ఉన్న కవిత బెయిల్ కోసం ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టును ఆశ్రయించారు. కోర్టు బెయిల్ పిటిషన్లను తిరస్కరించడంతో కవిత ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించారు. కవిత దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను ఇవాళ ఢిల్లీ హైకోర్టు విచారించగా ఈడీకి నోటీసులు జారీ చేసింది. సమగ్ర విచారణ కోసంమే 24 కు వాయిదా వేసింది. మార్చి 15 న అరెస్టయిన కవిత ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్నారు.

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టులకు మరోసారి ఎదురుదెబ్బ

పోలీస్‌స్టేషన్ పరిధి పిడియా గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు శుక్రవారం యాంటీ-నక్సల్స్ ఆపరేషన్ చేపట్టాయి. ఈక్రమంలోనే ఇరుపక్షాల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఘటనా స్థలం నుంచి అయిదుగురి మృతదేహాలను స్వాధీనం చేసుకున్నామని, భద్రత సిబ్బంది సురక్షితంగా ఉన్నారని పోలీసులు తెలిపారు. స్థానికంగా గాలింపు కొనసాగుతున్నట్లు చెప్పారు. ఇదిలాఉండగా.. గత నెల 16న కాంకేర్ జిల్లాలో 29 మంది మావోయిస్టులు మృతి చెందిన విషయం తెలిసిందే. ఛత్తీస్‌గఢ్ చరిత్రలో అతిపెద్ద ఎదురుకాల్పుల ఘటన ఇది. అనంతరం ఏప్రిల్ 30న నారాయణ్‌పుర్, కాంకేర్ జిల్లాల సరిహద్దు ప్రాంతంలో మరో ఎన్‌కౌంటర్‌లో 10 మంది మరణించారు. ఆ ప్రాంతంలో ఇంకా సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతోందన్నారు. గత కొన్ని నెలలుగా ఛత్తీస్ గఢ్ రాష్ట్రంలో మావోయిస్టులపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపుతోంది..ఏప్రిల్ 16న రాష్ట్రంలోని కంకేర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో భద్రతా బలగాలు 29 మంది మావోయిస్టులు చనిపోయారు.

## లోక్‌సభ ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

పోస్టల్ బ్యాలెట్ ఉపయోగించారని వెల్లడించారు. గతంతో పోలిస్తే 6000 మంది అధికంగా ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. సాయంత్రంతో పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ముగుస్తుందని చెప్పారు. హోమ్ ఓటింగ్ కూడా చాలా పక్కాగా జరిగిందన్నారు. పోలింగ్ సిబ్బందికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. పోలింగ్ సిబ్బందిని డీఆర్సీ సెంటర్లకు తీసుకువచ్చేందుకు ప్రత్యేక బస్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. పోలింగ్ స్టేషన్లో వద్ద ఉన్న క్యూ తెలుసుకోవడానికి పోల్ క్యూ ఆప్ చూసుకోవచ్చన్నారు. గూగుల్ మ్యాప్ ద్వారా పోలింగ్ స్టేషన్ దారి కనుక్కోవచ్చని చెప్పారు. వృద్ధులకు, వికలాంగులకు పికప్ అండ్ డ్రాప్ అవకాశం కలిపిస్తున్నామని.. ఇప్పటి వరకు 330 మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇంకా కావలసిన వాళ్లు సాక్ష్యం యాప్‌లో రిజిస్టర్ చేసుకోవచ్చన్నారు. రూ.42 కోట్ల విలువైన వస్తువులు, లిక్కర్, డబ్బులు సీజర్ చేశామన్నారు. 3896 పోలింగ్ బూతుల్లో వెబ్ కాస్టింగ్ ఉంటుందన్నారు. పోలింగ్ బూతు బయట సైడ్ కూడా సీసీ కెమెరాలు ఉంటాయన్నారు. మైక్రో అబ్జర్వర్ల కేటాయింపు రేపు జరుగుతుందని ఎన్నికల అధికారి తెలిపారు. సి విజిల్‘ ద్వారా వచ్చిన ఫిర్యాదులను వేగంగా పరిష్కారం చేస్తున్నామన్నారు. 72 గంటల్లో మరింత పటిష్టంగా విజిలెన్స్ టీంలు పని చేస్తాయన్నారు. పౌరులు 50 వేల కంటే ఎక్కువగా నగదును క్యారీ చేయడానికి వీలులేదని స్పష్టం చేశారు. అవసరం ఉంటే సరైన పత్రాలు చూపించాల్సి ఉంటుందన్నారు. పొలిటికల్ పార్టీలో ఉన్నవారు రేపటితో పేపర్లో వివరాలు ప్రచురించాలన్నారు. ఎండాకాలం నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల వద్ద అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఫస్ట్ ఎయిడ్ కిట్ ప్రతి పోలింగ్ స్టేషన్లో ఉంటుందన్నారు. ప్రచారం రేపు సాయంత్రం 6 గంటలకు ముగుస్తుందని... తర్వాత సైలెన్స్ పీరియడ్ ప్రారంభమవుతుందని తెలిపారు. నియోజకవర్గానికి చెందినవారు కాకుండా ఎవరూ అక్కడ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రకటనలు ఎన్నికల అధికారులతో అనుమతులు తీసుకున్న తర్వాత మాత్రమే ప్రచురించాలని ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్ స్పష్టం చేశారు.

## కట్టు కథలతో అల్లిన స్టోరీ ఢిల్లీ ఎక్సైజ్ కేస్

మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ అనేది ఢిల్లీ ప్రభుత్వ అంతర్గత వ్యవహారం. ఈ దేశంలో అనేక పాలసీలు మార్చారు. అదానీ కోసం బొగ్గు పాలసీ, విమానయాన పాలసీ మార్చిన విషయం వాస్తవం కాదా..? వాళ్ళ మీద ఏం చర్యలు తీసుకున్నారు అని కేటీఆర్ ప్రశ్నించారు. రెండు సంవత్సరాలుగా ఢిల్లీ పాలసీ కేసు విచారణ చేస్తున్నా ఒక రూపాయి అయినా ఎక్కడైనా రికవరీ చేశారా..? కేవలం ఊహాజనిత కట్టుకథలతో అల్లిన ఒక స్టోరీ ఈ ఎక్సైజ్ పాలసీ కేసు. న్యాయ వ్యవస్థపై పూర్తిస్థాయి నమ్మకం ఉంది. మోడీ ప్రభుత్వం వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుంది. బలమైన ప్రాంతీయ పార్టీ నాయకులు ఉండకూడదన్న లక్ష్యంతో ఈ రకంగా బీజేపీ వ్యవహరిస్తుంది. బీజేపీలో చేరిన వారిపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు అని కేటీఆర్ పేర్కొన్నారు.

## పదేళ్లుగా దోచుకున్న బిఆర్ఎస్

విమర్శించారు. గతంలో భారాస ప్రభుత్వం, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం దోచుకుంటున్నాయని ఆరోపించారు. భారాస సర్కారు.. కాళేశ్వరం పేరిట లూటీ చేసిందని, ఇప్పుడు కాంగ్రెస్ కూడా భారాస దారిలోనే వెళ్తోందని ని విమర్శించారు. ఆర్ఆర్ ట్యాక్స్ వసూలు చేస్తోందని దుయ్యబట్టారు. తాను ఎవరి పేరూ చెప్పకపోయినప్పటికీ.. ఆర్ఆర్ ట్యాక్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పందించారని, దీనిని బట్టి ఆ ట్యాక్స్ ఎవరు వసూలు చేస్తున్నారో అర్థమవుతోందని అన్నారు. మోదీ గ్యారంటీ అంటే.. దేశ అభివృద్ధికి గ్యారంటీ, విశ్వవేదికపై భారత గౌరవానికి గ్యారంటీ, ఇచ్చిన హామీలు నెరవేరతాయన్న గ్యారంటీ. మహబూబ్‌నగర్ ప్రాంతాన్ని భారాస, కాంగ్రెస్ నేతలు తమ స్వార్థానికి వాడుకున్నారు. ఈ ప్రాంతానికి కృష్ణా, తుంగభద్ర నదుల ఆశీర్వాదం ఉంది. సాగునీటి ప్రాజెక్టుల కోసం వేల కోట్లు ఇచ్చినప్పటికీ ఈ రాష్ట్రం సద్వినియోగం చేసుకోలేదు. ఇప్పటికీ ఈ ప్రాంత ప్రజలు ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన పరిస్థితి రావడం దురదృష్టకరమని అన్నారు. కాంగ్రెస్ రాకుమారుడు ఎన్నికలు రాగానే విద్వేష విషం చిమ్ముతున్నారు. ఆయన రాజగురువు మనల్ని రంగు ఆధారంగా విభజిస్తున్నారు. శరీర రంగును బట్టి దక్షిణ భారత్ వాళ్లు ఆఫ్రికన్లు అని మాట్లాడారు. కాంగ్రెస్‌కు హిందువులు, వారి పండుగలు అంటే ఇష్టం లేదు. హిందువులను ద్వితీయ శ్రేణి పౌరులుగా చేయాలని కాంగ్రెస్ చూస్తోంది. కులాలు, మతాల పేరిట దేశాన్ని విభజించాలని కాంగ్రెస్ చూస్తోంది. మతపరమైన రిజర్వేషన్లను అంబేద్కర్ కూడా వ్యతిరేకించారు. అలాంటి రిజర్వేషన్లు ఇస్తే.. మతమార్పిడులు పెరుగుతాయి. కాంగ్రెస్ అంటే అభివృద్ధి నిరోధకులు, దేశ వ్యతిరేకులు. మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్, భారాస కుమ్మక్కయ్యాయి‘ అని మోదీ విమర్శించారు. కాంగ్రెస్ అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిందన్నారు. పరిశ్రమలకు సంబంధించి కాంగ్రెస్ ఫేక్ వీడియోల ఫ్యాక్టరీని ఓపెన్ చేసిందన్నారు. వచ్చే రాగానే అది బీఆర్ఎస్ జీరాక్స్ కాపీగా మారిపోయిందన్నారు. బీఆర్ఎస్ పదేళ్లలో ఎంత లూటీ చేసిందో.. కాంగ్రెస్ కొన్ని నెలల్లో అంత లూటీ చేయాలని ప్రయత్నిస్తోందన్నారు. పరిశ్రమల గురించి చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు ఫేక్ వీడియోల ఫ్యాక్టరీని ఓపెన్ చేసిందన్నారు. కాళేశ్వరం పై విచారణకు కాంగ్రెస్ ఎందుకు ముందుకు రావడంలేదని ప్రశ్నించారు. మహబూబ్ నగర్ ప్రజలను బీఆర్ఎస్ , కాంగ్రెస్ నేతలు తమ స్వార్థ ప్రయోజనాలకోసం వాడుకుంటున్నారని మోదీ విమర్శించారు. తెలంగాణ వచ్చినంక కేసీఆర్ ను నమ్మి గెలిపిస్తే మహబూబ్ నగర్ ప్రజలను మర్చిపోయారన్నారు .. ఇప్పుడు కొత్త ముఖ్యమంత్రి కూడా ఈ ప్రాంతం నుంచి గెలిచారు. కాంగ్రెస్ కూడా అదే బాటలో నడుస్తుందన్నారు. మహబూబ్ నగర్ ప్రాంతంలో కృష్ణ, తుంగభద్రా నదులు ప్రవహిస్తున్నా.. రైతులకు చుక్క నీరందడం లేదన్నారు. ఈ తీరు మారాలంటే బీజేపీ ప్రతినిధి ఉండాలని ప్రధాని మోదీ అన్నారు.

## రేవంత్ సర్కార్‌కు ఐదేళ్ల గ్యారెంటీ

దేశంలోని సగం జనాభా ఆస్తులు వాళ్ల దగ్గరే ఉన్నాయని తెలిపారు. అంబానీ,అదానీ రాహుల్ కు డబ్బులు ఇస్తుంటే ఈడీ, సీబీఐ ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. టెంపోల్లో డబ్బులు వస్తుంటే మీరేం ఏం చేస్తున్నారు.. దమ్ముంటే టెంపోలో డబ్బుపై విచారణకు ఆదేశించాలని ఖర్గే సవాల్ విసిరారు. తెలంగాణలో రైతుబంధు నిధులు రైతుల ఖాతాల్లో వేశామన్నారు. రాష్ట్రంలో ఐదు గ్యారంటీలు అమలు చేశామని చెప్పారు. మరో గ్యారంటీకి ఎన్నికల కోడ్ అడ్డంకిగా ఉందన్నారు. త్వరలోనే మరో గ్యారంటీ అమలు చేస్తామన్నారు. బీజేపీ హయాంలో రాష్ట్రానికి ఏం వచ్చాయి.. కాంగ్రెస్ హయాంలోనే తెలంగాణకు పెద్ద ప్రాజెక్టులు వచ్చాయని తెలిపారు. హైదరాబాద్ కు మోదీ ఒక్క పెద్ద ఇన్వెస్ట్ మెంట్ ను కూడా తీసుకురాలేకపోయారని ధ్వజమెత్తారు.

## నేనిప్పుడు రాజకీయాల్లో లేను

మరో పక్క, అల్లు అర్జున్, నాని వంటి హీరోల కూడా మద్దతు తెలిపారు. ప్రచారానికి చివరి రోజైన 11న చిరంజీవి పిఠాపురంలో ప్రచారం నిర్వహించ నున్నారనే గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతోంది. పిఠాపురంలో ప్రచారం అంటూ వస్తున్న వార్తలపై చిరంజీవి స్పందించారు. 11న పిఠాపురం వెళ్లట్లేదని,పవన్ కళ్యాణ్ తరఫున ఎన్నికల ప్రచారంలో పాల్గొనట్లేదని చిరంజీవి క్లారిటీ ఇచ్చారు. పవన్ కళ్యాణ్ తన తరఫున ప్రచారం చేయమని కోరలేదని అన్నారు. తాను రాజకీయాలకు అతీతంగా ఉన్నానని అన్నారు. ఎంజీఆర్ కు భారతరత్న వచ్చినప్పుడు ఎన్టీఆర్ కూడా రావటం సముచితం అన్నారు. గురువారం దిల్లీలో జరిగిన కార్యక్రమంలో భారత అత్యున్నత పురస్కారాల్లో ఒకటైన పద్మవిభూషణ్ అందుకున్న సంగతి తెలిసిందే. దిల్లీ నుంచి హైదరాబాద్ చేరుకున్న ఆయన మీడియాతో మాట్లాడారు. నేను రాజకీయాలకు అతీతంగా ఉండాలనుకుంటున్నా. పిఠాపురానికి నేను వెళ్లడం లేదు. మీడియాలో వస్తున్న ప్రచారంలో వాస్తవం లేదు. అలాంటి ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. నేను అక్కడకు రావాలని కళ్యాణ్‌బాబు ఎప్పుడూ కోరుకోలేదు. నా సౌకర్యానికి వదిలేస్తాడు. తను బాగుండాలి. జీవితంలో ఎన్నో సాధించాలి. ఆ విషయంలో తనకు మద్దతుగా ఉన్నానని చెప్పేందుకు వీడియో విడుదల చేశాను. మా తమ్ముడు రాజకీయంగా ఎదగాలని మా కుటుంబ సభ్యులందరం మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వడం సముచితం. నేను కూడా ఈ విషయమై అభ్యర్థిస్తున్నా. ప్రభుత్వ తరపు నుంచి చేస్తే అది త్వరగా సాకారమవుతుంది. ఎంజీఆర్‌కి వచ్చినప్పుడు ఎన్టీఆర్‌కు రావడం సముచితం. ఆనందదాయకం అని అన్నారు. ప్రస్తుతం మీరు కాంగ్రెస్‌లోనే ఉన్నారు కదా! అని ప్రశ్నించగా, సమాధానం చెప్పకుండా చిరునవ్వుతో వెళ్లిపోయారు. 45 సంవత్సరాల సుదీర్ఘ సేవను గుర్తించి భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ అవార్డ్ ఇచ్చిందని, తన కృషి , సేవతో పాటు తన అభిమానులు, ప్రేక్షకులు, దర్శక నిర్మాతలు టెక్నిషియన్స్‌కు మెగాస్టార్ చిరంజీవి ధన్యవాదాలు తెలిపారు. పద్మవిభూషణ్ అవార్డు వెనుక తన ఉన్నతికి కారణమైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చెప్పారు. ఏ టైమ్‌కు ఏది రావాలంటే అది వస్తుందని.. తాను ఎదురు చూడనని అన్నారు.కాగా మెగాస్టార్ చిరంజీవి పద్మవిభూషణ్ అవార్డును రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకున్నారు.

## పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో పాలమూరు నిర్లక్ష్యం

పెద్దడు..బీజేపీ గెలిస్తే అభివృద్ధి ఎక్కడికక్కడ ఆగిపోతుందని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతం ప్రశాంతంగా ఉంది.. అంతర్జాతీయ పెట్టుబడులు వస్తున్నాయి..ఈ ప్రాంతానికి పరిశ్రమలు వస్తున్నాయి. మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది..బీజేపీకి ఓటేస్తే పొద్దున లేస్తే పంచాయతీలే అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉత్తరప్రదేశ్ లో బీజేపీ అధికారంలో ఉంది.. అక్కడ ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. ఒక్క పరిశ్రమ కూడా రాలేదన్నారు.బీజేపీ ఉద్దండ నేతలు ఉత్తర ప్రదేశ్ నుంచి ఉన్నారు. మరి ఎందుకు పెట్టుబడులు రావడం లేదని ప్రశ్నించారు. బీజేపీ పెట్టే పంచాయతీలు, ఆ పార్టీ చిమ్ముతున్న విషయంతో ఉత్తరప్రదేశ్ సర్వ నాశనం అయిందన్నారు. దేశరాజధానికి దగ్గరగా ఉన్న నోయిడాలో బీజేపీ పంచాయతీలతో అభివృద్ధి లేదన్నారు. అదే పక్కన గురుగ్రామ్ కు లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చాయన్నారు రేవంత్ రెడ్డి. ఇవాళ తెలంగాణకు కూడా మంచి అవకాశం ఉంది.. 2004 నుంచి 2014 మధ్య కాలంలో అప్పటి సీఎం రాజశేఖర్ రెడ్డి హయాంలో హైదరాబాద్ కు ఔటర్ రింగ్ రోడ్డు, అంతర్జాతీయ ఎయిర్ పోర్టు వచ్చింది.. ఐటీ పరిశ్రమలు వచ్చాయన్నారు. మెట్రో రైలు వచ్చింది.. కృష్ణా గోదావరి నీళ్లు వచ్చాయన్నారు. వేల కోట్ల పెట్టుబడులు, లక్షలాది మందికి ఉపాధి లభించిందన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ అధికారంలో ఉంది.. ఇవాళ తెలంగాణకు కూడా మంచి అవకాశం ఉంది..ప్రాజెక్టులను పూర్తి చేసి రైతులకు నీళ్లిస్తామన్నారు. ఇక్కడ వంశీచంద్‌ను గెలిపించాలన్నారు.

### తెరుచుకున్న జ్యోతిర్లింగ క్షేత్రం

# కేదారనాథ్

### మిన్నంటిన హరహర మహదేవ్ నినాదాలు

### తొలిదర్శనం చేసుకున్న సిఎం పుష్కర్ సింగ్ థామి

**కేదార్‌నాథ్,మే10**: పరమశివుడి ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన ఉత్తరాఖండ్ లోని కేదార్‌నాథ్ ఆలయం తెరుచుకుంది. శుక్రవారం అక్షయ తృతీయ శుభ సందర్భంగా.. భజనలు, 'హర్ హర్ మహాదేవ్' కీర్తనల మధ్య ఆలయ తలుపులను అధికారులు తెరిచారు. ఈ సందర్భంగా చాపర్లతో పూల వర్షం కురిపించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన కేదార్ నాథ్ అలయాన్ని సందర్శించుకునేందుకు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా ఆలయాన్ని సందర్శించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య ఉదయం 7 గంటలకు ఆలయ ప్రధాన తలుపులు అధికారులు తెరిచారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కుటుంబంతో కలిసి తొలి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేదారేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్ ఆలయం ఒకటి. చార్‌ధామ్ యాత్రలో కేదార్ నాథ్ దేవాలయం సందర్శన భాగంగా ఉంటుంది. ఏటా దేశంలోని వివిధ



ప్రాంతాల నుంచి లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్‌కు చేరుకుని పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే, శీతాకాలం సందర్భంగా ఈ ఆలయాన్ని మూసివేస్తారు. ఇక దాదాపు ఆరు నెలల పాటు మూసి ఉన్న ఈ ఆలయ తలుపులు భక్తుల దర్శనార్థం నేడు తెరిచారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. సుమారు 40 క్వింటాళ్ల పూలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తులు ఉదయం నుంచే ఆలయానికి క్యూ కట్టి కేదారేశ్వరుడిని దర్శించుకుంటున్నారు. మరోవైపు యమునోత్రి ఆలయం కుండా ఉదయం 7 గంటలకే తెరుచుకుంది. గంగోత్రిఆలయం మాత్రం మధ్యాహ్నం 12:20 గంటలకు తెరుచుకోనుంది. ఇక చార్‌ధామ్ యాత్రలో భాగమైన బద్రీనాథ్ ఆలయాన్ని ఈ నెల 12న తెరవనున్నట్లు బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ చైర్మెన్ అజేంద్ర అజయ్ తెలిపారు. తన భార్య గీతా ధామితో కలిసి కేదార్‌నాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు వచ్చిన భక్తులకు సీఎం పుష్కర్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. యాత్రికులు సురక్షితంగా, సంతృప్తికరంగా ప్రయాణం సాగించాలని ఆయన ఆకాంక్షించారు, గత సంవత్సరాల్లో మాదిరిగానే ఈ కార్యక్రమం ఆనందం, ఉత్సాహంతో పూర్తవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, కేదార్‌నాథ్ ధామ్‌తో పాటు, యమునోత్రి ఆలయ పోర్టల్స్, యమునా నది పవిత్ర స్థలాన్ని కూడా భక్తుల కోసం తెరిచారు. గంగోత్రి ఆలయ తలుపులు మధ్యాహ్నం 12.20 గంటలకు తెరవనున్నారు అధికారులు. భూమిపై వైకుంఠంగా (విష్ణువు నివాసం) పరిగణించబడే బద్రీనాథ్ ధామ్ మే 12వ తేదీ ఉదయం 6 గంటలకు తెరుచుకోనుంది.

## సింహాచలం అప్పన్న నిజరూప దర్శనం

### - స్వామి దర్శనం కోసం భారీగా చేరుకున్న భక్తులు

### - తొలిదర్శనం చేసుకున్న అశోకగజపతి దంపతులు



**విశాఖపట్టణం,మే10:** వైశాఖ శుద్ధ తదియ పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాచలంలో చందనోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. వేకువజామున ఒంటి గంటకు సుప్రభాత సేవతో అప్పన్న స్వామిని మేల్కొలిపి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామి దేహంపై ఉన్న చందనాన్ని తొలగించి నిజరూపంలోకి తీసుకొచ్చారు. వేకువజాము నుంచే సింహగిరిపై భక్తులు బారులు తీరారు. గోవింద నామాలతో సింహాచల పుణ్యక్షేత్రం మారుమోగుతోంది. ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలం అప్పన్న స్వామి చందనోత్సవం సందర్భంగా స్వామి భక్తులకు నిజరూప దర్శనం ఇస్తున్నారు. ఆలయ అనువంశీ ధర్మకర్త అశోక్‌గజపతి రాజు కుటుంబ సభ్యులు తొలి పూజ చేసుకున్నారు. అలాగే స్వరూపానంద సరస్వతి, దేవదాయ శాఖ, అధికారులు, పలువురు న్యాయమూర్తులు.. స్వామివారి నిజరూప దర్శనం చేసుకున్నారు. శుక్రవారం తెల్లవారి జాము మూడు గంటల నుంచి ఆలయ అధికారులు సాధారణ భక్తులకు దర్శనం కల్పించారు. గత ఏడాది ఇబ్బందుల నేపథ్యంలో ఈసారి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. స్వామివారి నిజరూప దర్శనం చేసుకునేందుకు భక్తులు పోటెత్తారు. కాగా స్వామి వారి నిజరూపాన్ని భక్తులు దర్శించుకునేందుకు ఈ నేల 3వ తేదీ నుంచి 7వ తేదీ వరకు టికెట్లు విక్రయించారు. అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని సింహాద్రి అప్పన్న చందనోత్సవం నిర్వహిస్తున్నారు. స్వామివారి నిజరూప దర్శన టికెట్లు రూ.300, రూ.వెయ్యి టికెట్లు బ్యాంకుల ద్వారా, సింహగిరిపై టికెట్ల విక్రయ కేంద్రాల ద్వారా భక్తులకు అందుబాటులో ఉంచారు. ఈ టికెట్లు లేని భక్తులు ఉచిత దర్శనం క్యూలైన్ల ద్వారా స్వామివారిని దర్శించుకోవచ్చు. సింహాద్రి అప్పన్నకు అక్షయ తృతీయ రోజున జరిగే చందనోత్సవం చాలా విశిష్టమైనది.

## తెరుచుకున్న జ్యోతిర్లింగ క్షేత్రం కేదారనాథ్

### మిన్నంటిన హరహర మహదేవ్ నినాదాలు

### తొలిదర్శనం చేసుకున్న సిఎం పుష్కర్ సింగ్ థామి



**కేదార్‌నాథ్,మే10:** పరమశివుడి ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన ఉత్తరాఖండ్ లోని కేదార్‌నాథ్ ఆలయం తెరుచుకుంది. శుక్రవారం అక్షయ తృతీయ శుభ సందర్భంగా.. భజనలు, 'హర్ హర్ మహాదేవ్' కీర్తనల మధ్య ఆలయ తలుపులను అధికారులు తెరిచారు. ఈ సందర్భంగా చాపర్లతో పూల వర్షం కురిపించారు. పవిత్ర పుణ్యక్షేత్రమైన కేదార్ నాథ్ అలయాన్ని సందర్శించుకునేందుకు దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా ఆలయాన్ని సందర్శించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణ మధ్య ఉదయం 7 గంటలకు ఆలయ ప్రధాన తలుపులు అధికారులు తెరిచారు. ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కుటుంబంతో కలిసి తొలి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేదారేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.పరమేశ్వరుడి పవిత్ర ఆలయాలైన 12 జ్యోతిర్లింగాల్లో కేదార్‌నాథ్ ఆలయం ఒకటి. చార్‌ధామ్ యాత్రలో కేదార్ నాథ్ దేవాలయం సందర్శన భాగంగా ఉంటుంది. ఏటా దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్‌కు చేరుకుని పరమేశ్వరుడ్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేస్తుంటారు. అయితే, శీతాకాలం సందర్భంగా ఈ ఆలయాన్ని మూసివేస్తారు. ఇక దాదాపు ఆరు నెలల పాటు మూసి ఉన్న ఈ ఆలయ తలుపులు భక్తుల దర్శనార్థం నేడు తెరిచారు. ఈ సందర్భంగా ఆలయాన్ని అధికారులు సర్వాంగ సుందరంగా అలంకరించారు. సుమారు 40 క్వింటాళ్ల పూలతో అందంగా ముస్తాబు చేశారు. భక్తులు ఉదయం నుంచే ఆలయానికి క్యూ కట్టి కేదారేశ్వరుడిని దర్శించుకుంటున్నారు. మరోవైపు యమునోత్రి ఆలయం కుండా ఉదయం 7 గంటలకే తెరుచుకుంది. గంగోత్రిఆలయం మాత్రం మధ్యాహ్నం 12:20 గంటలకు తెరుచుకోనుంది. ఇక చార్‌ధామ్ యాత్రలో భాగమైన బద్రీనాథ్ ఆలయాన్ని ఈ నెల 12న తెరవనున్నట్లు బద్రీనాథ్-కేదార్‌నాథ్ ఆలయ కమిటీ చైర్మెన్ అజేంద్ర అజయ్ తెలిపారు. తన భార్య గీతా ధామితో కలిసి కేదార్‌నాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పవిత్ర పుణ్యక్షేత్రాలను సందర్శించేందుకు వచ్చిన భక్తులకు సీఎం పుష్కర్ సింగ్ శుభాకాంక్షలు తెలిపారు. యాత్రికులు సురక్షితంగా, సంతృప్తికరంగా ప్రయాణం సాగించాలని ఆయన ఆకాంక్షించారు, గత సంవత్సరాల్లో మాదిరిగానే ఈ కార్యక్రమం ఆనందం, ఉత్సాహంతో పూర్తవుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. కాగా, కేదార్‌నాథ్ ధామ్‌తో పాటు, యమునోత్రి ఆలయ పోర్టల్స్, యమునా నది పవిత్ర స్థలాన్ని కూడా భక్తుల కోసం తెరిచారు. గంగోత్రి ఆలయ తలుపులు మధ్యాహ్నం 12.20 గంటలకు తెరవనున్నారు అధికారులు. భూమిపై వైకుంఠంగా (విష్ణువు నివాసం) పరిగణించబడే బద్రీనాథ్ ధామ్ మే 12వ తేదీ ఉదయం 6 గంటలకు తెరుచుకోనుంది.

## మోదీ హయాంలో వ్యవస్థలు ధ్వంసం

### సిపిఐ నేత కూనంనేని ఘాటు విమర్శలు




**ఖమ్మం,మే10:** దేశంలో ఆటవిక రాజ్యం కొనసాగుతున్నదని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు విమర్శించారు. మోదీ హయాంలో వ్యవస్థలు ధ్వంసమయ్యాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిపక్షాలపై ఐటీ, ఈడీలను ప్రయోగి స్తుందన్నారు. బీజేపీకి అనుకూలంగా ఉన్నవారి పై ఒక్క దాడైనా జరిగిందా అని ప్రశ్నించారు. హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశంలో ఇప్పటివరకు మూడు వేల ఈడీ కేసులు నమోదయ్యాయని చెప్పారు.

# టిడిపితోనే ముస్లింల అభివృద్ధి సాధ్యం

**- మాచర్లలో వైకాపా రౌడీ రాజకీయాలను అడ్డుకోవాలి**

**- ప్రతికూల వాతావరణంతో బాబు పర్యటన రద్దు - వీడియో సందేశం విడుదల చేసిన చంద్రబాబు**



**అమరావతి,మే10:** ముస్లింల అభివృద్ధి తెదేపాతోనే సాధ్యమని తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ప్రతికూల వాతావరణం కారణంగా చంద్రబాబు పాల్గొనాల్సిన మాచర్ల సభ రద్దయింది. దీంతో ఆయన మాచర్ల ప్రజలనుద్దేశించి వీడియో సందేశం విడుదల చేశారు. 'ముస్లింలకు రూ.5లక్షల వరకు వడ్డీలేని రుణం ఇచ్చాం. దుల్హన్ పథకం ఇస్తాం, రంజాన్ తోఫా ఇస్తాం. వైకాపా నేతలు పల్నాడు ప్రాంతాన్ని రక్తంతో తడిపేశారు. పిన్నెల్లి.. హత్యా రాజకీయాలు చేస్తున్నారు.

కత్తి పట్టుకున్నవారు.. దాంతోనే పోతారు. కూటమి ప్రభుత్వం వచ్చాక రౌడీ రాజకీయాలను అణచివేస్తాం. పద్ధతి మార్చుకోవాలని పిన్నెల్లిని హెచ్చరిస్తున్నా. వైకాపా ఒక్క ఎంపీ గెలిచినా దిల్లీలో ఎవరికి మద్దతిస్తుందో చెప్పాలి. ఆ పార్టీ చేసేది దిల్లీలో ఒకటి.. గల్లీలో మరొకటి. వైకాపా పాలనలో ఐదేళ్లు అప్రజాస్వామిక పరిస్థితులు. మాచర్ల ప్రజల్లో తిరుగుబాటు మొదలైంది. చంద్రయ్య, జంగయ్య లాంటి కార్యకర్తల త్యాగాలు మరిచిపోను. జూలకంటి బ్రహ్మారెడ్డి వచ్చాక మాచర్లలో పరిస్థితి మారిందని చంద్రబాబు అన్నారు. మాచర్లలో వైసీపీ పాలనలో ఐదేళు అప్రజాస్వామిక పరిస్థితులతో ప్రజలు భయాందోళనలు చెందారని చంద్రబాబు నాయుడు అన్నారు. ఈ ఎన్నికల్లో సీఎం జగన్ రెడ్డిపై ప్రజల్లో తిరుగుబాటు మొదలైందని చెప్పారు. వాతావరణ పరిస్థితులు కారణంగా ఈరోజు మాచర్ల ప్రజాగళం సభకు రాలేకపోయానని తెలిపారు. ఈమేరకు మాచర్ల సభను ఉద్దేశించి చంద్రబాబు వీడియో సందేశం విడుదల చేశారు. నియోజకవర్గంలో వైసీపీని చరమగీతం పాడాలనే కసి ప్రజల్లో ఉందని తెలిపారు. పల్నాడు ప్రజల త్యాగాలు తన మనస్సులో ఎప్పుడు మెదలుతూ ఉంటాయని చెప్పుకొచ్చారు. మాచర్లలో బ్రహ్మారెడ్డి వంద శాతం విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. ఎంపీ అభ్యర్థిగా లావు శ్రీకృష్ణదేవరాయలు మంచి పనులు చేశారని తెలిపారు. వీరిద్దరిని ఈ ఎన్నికల్లో తప్పనిసరిగా గెలిపించాలని కోరారు. పవన్ కళ్యాణ్ సినీ హీరో మాత్రమే కాదు.. రాజకీయాల్లో కూడా హీరో అని కొనియాడారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం ఓటు చీలకూడదని పొత్తు పెట్టుకున్నారని చంద్రబాబు పేర్కొన్నారు.

# విశ్వసనీయతకు మీా బిడ్డ నిదర్శనం

**- మోసానికి చంద్రబాబు ఆదర్శం - బాబు నమ్మితే పథకాలు మాయం - నన్ను నమ్మితే మళ్లీ పథకాలకు మోక్షం**

**- మంచి చేశాను కనుకనే ఓటేయండి - ఇది మీ భవిష్యత్‌కు సంబంధించిన ఎన్నికలు - మంగళగిరి సభలో సిఎం జగన్ ఉద్వేగపూరిత ప్రసంగం**



**మంగళగిరి,మే10:** సాధ్యంకాని హామీలతో టీడీపీ అధినేత చంద్రబాబు మేనిఫెస్టో ఇచ్చారు. కానీ, మేం 99 శాతం హామీలు అమలు చేసి మేనిఫెస్టోకు ఒక విశ్వసనీయత తీసుకొచ్చాం. ఇప్పుడు కూడా మేనిఫెస్టో ఆధారంగానే ఎన్నికల్లో ఓటేయమని అడుగు తున్నాం అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మంగళగిరిలో శుక్రవారం ఉదయం వైఎస్సార్‌సీపీ నిర్వహించిన ఎన్నికల ప్రచార భేరీలో ఆయన ప్రసంగించారు. 'మంగళగిరి సిద్ధమేనా? దేవుడి దయతో వాతావరణం కాస్త చల్లగా ఉంది. మీ చిక్కటి చిరునవ్వుల నడుమ, ఇందరి ప్రేమానురాగాలు, ఇందరి ఆప్యాయతలు, ఇందరి ఆప్యాయతల నడుమ మీ అందరికి కూడా.. నా ప్రతి అక్కకూ, నా ప్రతి చెల్లెమ్మకి, నా ప్రతి అవ్వకు, నా ప్రతి తాతకు, నా ప్రతి సోదరుడికి, నా ప్రతి స్నేహితునికీ .. మీ బిడ్డ మీ జగన్ రెండు చేతులు జోడించి, హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. జరగబోయే ఎన్నికలు.. కేవలం మూడు రోజుల్లో కురుక్షేత్ర మహాసంగ్రామం జరగనుంది. జరగబోయే ఈ ఎన్నికలు కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునేందుకు మాత్రమే జరుగుతున్న ఎన్నికలు కావు. ఈ జరగబోయే ఎన్నికలు రాబోయే ఐదేళ్ల మీ ఇంటింటి అభివృద్ధిని, పథకాల కొనసాగింపును నిర్ణయించబోయే ఎన్నికలు ఈ ఎన్నికలు. జగన్‌కు ఓటు వేస్తే పథకాలన్నీ కొనసాగింపు. మళ్లీ ఇంటింటి అభివృద్ధి. అదే పొరపాటున చంద్రబాబుకు ఓటు వేస్తే... పథకాలన్నీ ముగింపు. మళ్లీ మోసపోటమే. ఇదే.. ఇదే.. చంద్రబాబు గత చరిత్ర చెప్పిన సత్యం. ఇదే సాధ్యం కాని హామీలతో చంద్రబాబు ఇచ్చిన మేనిఫెస్టోలకు అర్థం. ప్రతీ ఒక్కరూ కూడా ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. పొరపాటును చంద్రబాబుకి ఓటేయడం అంటే.. కొండచిలువ నోట్లో తల పెట్టడమే అని గుర్తు పెట్టుకోవాలి. అంద రికీ ఈ విషయాలు చెబుతూ.. నా మాటలపై ఆలోచన చేయండని జగన్ పిలుపునిచ్చారు. గత 59 నెలల మీ బిడ్డ పాలనలో గతంలో ఎప్పుడూ లేని విధంగా.. ఏకంగా రూ.2.70 లక్షల కోట్ల రూపాయిలు వివిధ పథకాలకు మీ బిడ్డ 130 సార్లు బటన్ నొక్కితే నేరుగా నా అక్కచెల్లమ్మల ఖాతాల్లోకి, వాళ్ల చేతుల్లోకి జమ అవుతు న్నాయి. ఎక్కడా లంచాలు లేవు, వివక్ష లేదు. మీ బిడ్డ బటన్‌నొక్కడం.. నేరుగా అక్కచెల్లెమ్మల ఖాతాల్లోకి వెళ్లడం. మీ బిడ్డ రాక మునుపు, మీ బిడ్డ పాలనకు మునుపు ఈ విధంగా బటన్‌లు నొక్కడం, నేరుగా ఖాతాల్లోకి వెళ్లడం గతంలో ఎప్పుడైనా జరిగిందా? ఆలోచన చేయండి. ఏకంగా.. గతంలో ఎప్పుడూ చూడని విధంగా 2లక్షల 31 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మీ బిడ్డ పాలనలోనే వచ్చాయి. దశాబ్దాలుగా ఉన్న ఉద్యోగాలు 4 లక్షలు. కేవలం 59 నెలల పాలనలోనే రెండు లక్షల ఉద్యోగాలిచ్చాం. గత చరిత్రలో ఇది ఎప్పుడూ జరగలేదని సగర్వంగా చెబుతున్నా. ఇందులో లక్షా 35 వేల మంది మన కళ్లముందు సచివాలయాల్లో కనిపిస్తున్నారు. ఇంతకుముందు అంతా ఎన్నికల మేనిఫెస్టో అంటే ఎన్నికలప్పుడు వస్తారు. రంగురంగుల కాగితాలతో, రంగురంగుల ఆశలకు అబద్ధాలకు రెక్కలు కట్టి చెప్పేవారు. ఎన్నికలు అయిపోయిన తర్వాత ఆ మేనిఫెస్టోను చెత్తబుట్టలో వేసే పరిస్థితి. కనీసం వెతికినా దొరికేది కాదు. ఆ సంప్రదాయాన్ని మార్చి, గతంలో ఎప్పుడూ చూడని విధంగా దేశంలోనూ ఎక్కడా చూడని విధంగా.. ఏకంగా 99? హామీలు నెరవేర్చి, ఆ మేనిఫెస్టోను నేరుగా నా అక్కచె÷-లలెమ్మల కుటుంబాలకే పంపించి, మీ బిడ్డ పాలనలో ఇవన్నీ జరిగాయా? లేదా? మీరే టిక్కు పెట్టండి, మీ జగన్ ఇవన్నీ చేశాడు.. మీరే మీ బిడ్డకు ఆశీస్సులు ఇవ్వండి అంటూ మేనిఫెస్టోకు విశ్వసనీయత తీసుకొచ్చింది మీ బిడ్డ పాలనలోనే. ఆలోచేన చేయండి.. ఇది మీ బిడ్డ పాలనలో కాదా?.ఇప్పుడు నేను గడగడా కొన్ని పథకాల పేర్లు మచ్చుకు చెబుతాను.. ఈ పథకాలన్నీ గతంలో ఎప్పుడైనా ఉన్నాయా? ఈ పథకాలన్నీ మీకు అందాయా అని మీరే ఆలోచించండి. గవర్నమెంట్ బడి పిల్లల చేతుల్లో ట్యాబ్‌లు, ఇంగ్లీష్ మీడియం నుంచి ఐబీ దాకా ప్రయాణం, టోఫెల్ క్లాసులు, బైలింగువల్ టెక్ట్స్ బుక్‌లు మన పిల్లల చేతుల్లోనే కనిపిస్తున్నాయి. బడులు తెరిచేసరికే విద్యాకానుక, బడుల్లో గోరుముద్ద, పిల్లల చదువులకు ఆ తల్లులను ప్రోత్సహిస్తూ చరిత్రలో ఎప్పుడూ జరగని రీతిలో ఓ అమ్మ ఒడి..గతంలో ఉన్నాయా? గతంలో జరిగిందా?. పూర్తి ఫీజులతో...ఏ అక్కా...ఏ చెలలెమ్మా తన పిల్లల చదువుల కోసం అప్పులపాలు అవ్వకూడదని, పెద్ద చదువుల కోసం పూర్తి ఫీజులతో ఒక జగనన్న విద్యాదీవెన, ఓ జగనన్న వసతి దీవెన.. ఇంజినీరింగ్, మెడిసిన్ చదువుతున్న వాళ్లు 93 శాతం ఫీజు రియంబర్స్‌మెంట్ పొందుతున్నది ఈ 59 నెలల కాలంలోనే. ఇంటర్నేషనల్ యూనివర్సిటీలతో ఆన్‌లైన్ సర్టి÷డ్ కోర్సులను డిగ్రీ స్థాయిలో.. ఇలా చదువుల్లో మీ బిడ్డ తెచ్చిన విప్లవాలు గతంలో ఎప్పుడైనా జరిగాయా? ప్రతీ ఒక్కరూ ఆలోచన చేయండి. 15 ఏళ్ల తర్వాత.. ఐబీ సర్టిఫికెట్ పదో తరగతి పాసైతాడు. మరో మూడేళ్లకు డిగ్రీ చేసి.. అంతర్జాతీయ యూనివర్సిటీల నుంచి కోర్సులతో పట్టా పుచ్చుకుంటాడు. అనర్గళంగా ఇంగ్లీష్ మాట్లాడుతూ.. ఉద్యోగాలకు అప్లికేషన్ పెట్టుకుంటే ఎలా ఉంటుంది. పేదల భవిష్యత్తు మారాలి.. అందుకు మీ బిడ్డ అడుగులు వేయడం ఎంత అవసరమో ఆలోచన చేయండి. గతంలో ఎన్నడూ జరగని విధంగా, చూడని విధంగా.. నా అక్కచెల్లెమ్మలను వాళ్ల కాళ్లమీద వాళ్లు నిలబడాలని, వాళ్లకు ఏదో ఒక ఆదాయాలు ఉండాలని, అక్కచెలలెమ్మలకు..ఒక ఆసరా, చేయూత, సున్నావడ్డీ, కాపునేస్తం, ఈబీసీ నేస్తం, నా అక్కచెలలెమ్మల పేరిట 31 లక్షల ఇళ్ల స్థలాలు వారిపేరిట రిజిస్ట్రేషన్ చేయించే కార్యక్రమంతో పాటు అందులో 20 లక్షల ఇళ్లు కడుతున్న కార్యక్రమం కూడా చేపట్టాం. అక్కచె÷-లలెమ్మల కోసం ఇంతగా ఆలోచన చేసిన ప్రభుత్వం..మహిళా సాధికారత కోసం ఇంతగా పట్టించుకున్న ప్రభుత్వం గతంలో ఎప్పుడైనా చూసారా? నా అవ్వాతాతలకు ఇంటికే రూ.3000 పెన్షన్ గతంలో ఎప్పుడైనా జరిగిందా?. ఇంటి వద్దకే రేషన్. ఇంటి వద్దకే పౌర సేవలు. ఇంటి వద్దకే పథకాలు రావడం.. గతంలో ఎప్పుడైనా జరిగాయా?. రైతన్నలకు పెట్టుబడికి సహాయంగా రైతుభరోసా ఎప్పుడైనా జరిగిందా అని అడుగుతున్నాను. రైతన్నలకు ఓ ఉచిత పంటలబీమా, సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ, పగటి పూటే 9 గం.ల ఉచిత విద్యుత్, ఒక ఆర్బీకే వ్యవస్థ...ఇవన్నీ గతంలో ఎప్పుడైనా జరిగాయా? అని అడుగుతున్నాను. స్వయం ఉపాధికి తోడుగా ఉంటూ.. సొంత ఆటోలు, టాక్సీలు నడుపుతున్న డ్రైవరన్నలకు ఓ వాహన మిత్ర, నేతన్నలకో నేతన్న నేస్తం, మత్స్యకారులకు ఓ మత్స్యకార భరోసాతో పాటు చిన్న చిన్న వ్యాపారాలు చేసుకునేవాళ్లకు, పక్కనే తోపుడు బళ్లలో ఉన్నవాళ్లకు, ఇడ్లీ కొట్టు పెట్టుకున్న వాళ్లకు, శ్రమజీవులకు తోడుగా ఉంటూ ఓ చేదోడు, ఓ తోడు అనే పథకం అందిస్తున్నాం. లాయర్లకు ఒక లా నేస్తం. ఇలా పేదలకు తోడుగా ఉంటూ.. స్వయం ఉపాధి రంగంలో ఇంత మందికి తోడుగా ఉంటున్న పరిస్థితి గతంలో ఎప్పుడైనా జరిగాయా?. ఈ పథకాలు గతంలో ఉండేటివా?..అని ప్రశ్నించారు. ఏ పేదవాడు అప్పులు పాలవ్వకూడదని.. ఏ పేదవాడు వైద్యం అందక ఇబ్బంది పడకూడదు.. వైద్యం కోసం అప్పుల పాలయ్యే పరిస్థితి రాకూడదు అని ఆరోగ్యశ్రీని విస్తరించాం. ఏ పేదవాడికి అయినా వైద్యం కోసం 25 లక్షల దాకా ఉచితంగా వైద్యం. రెస్ట్ పీరియడ్‌లో పేదవాడికి ఆరోగ్య ఆసరా. పేదవాడికి అండగా గ్రామంలోనే విలేజ్ క్లినిక్. గ్రామంలోనే ఫ్యామిలీ డాక్టర్. ప్రతీ ఇంటిని జల్లెడ పడుతూ.. ఇంటికే ఆరోగ్య సురక్ష. ఇంతగా ఆరోగ్యం మీద దృష్టి పెట్టిన ప్రభుత్వం ఏదైనా ఉందా అని అన్నారు. వీటన్నింటితో పాటు ఏ గ్రామానికి వెళ్లినా కూడా.. 600 రకాల సేవలు అందించే సచివాలయం. ఏ గ్రామానికి వెళ్లినా.. 60-70 ఇళ్లకు ఒక వలంటీర్తో కూడిన వ్యవస్థ. నాలుగు అడుగులు ముందుకు వేస్తే రైతన్నను చేయి పట్టుకు నడిపిస్తూ ఓ ఆర్బీకే. మరో నాలుగు అడుగులు ముందుకు వేస్తే ప్రతి పేదవాడికీ వైద్యంపరంగా అండగా ఉంటూ విలేజ్ క్లినిక్. ఇంకో నాలుగు అడుగులు ముందుకు వేస్తే నాడునేడు ద్వారా బాగుపడ్డ ఇంగ్లీష్ మీడియం బడి. గ్రామానికే ÷బైర్ గ్రిడ్, గ్రామంలోనే డిజిటల్ లైబ్రరీ. ఇవన్నీ కాక గ్రామంలోనే నా అక్కచె÷-లలెమ్మల రక్షణ కోసం మహిళా పోలీస్. అక్కచె÷-లలెమ్మల ఫోన్‌లో దిశ యాప్. ఈ పథకాలు, ఈ మార్పులు, ఈ లంచాలు.. వివక్ష లేని పాలన గతంలో జరిగిందా?.. అక్కచె÷-లలెమ్మలకు, అవ్వాతాతలకు అండగా నిలిచిన పాలన ఇది. ఆలోచన చేయండని అన్నారు. మరో పక్క చంద్రబాబునే గమనించండి. పద్నాలుగేళ్లు సీఎంగా చేసిన వ్యక్తి.. ఆయన పేరు చెబితే ఒక్కటంటే ఒక్కటైనా పథకం లేదు. ఆయన పాలన ఎలా ఉండేదో గమనించండి. చంద్రబాబు అధికారంలోకి వచ్చేదాకా అబద్ధాలు మోసాలు. అధికారం తప్పితే.. ఆయన మాయలు, ఆయన మోసాలు ఎలా ఉంటాయో. ఈ పాంప్లెట్ గుర్తుకు తెచ్చుకోండని అన్నారు. మళ్లీ.. కొత్త మేనిఫెస్టో డ్రామా. మళ్లీ ఇదే ముగ్గురూ. మళ్లీ చంద్రబాబూ.. సూపర్ సిక్స్ అంట. నమ్ముతారా?, సూపర్ సెవెన్ అంట. నమ్ముతారా?. ఇంటింటికీ కేజీ బంగారం అంట. నమ్ముతారా?. ఇంటింటికీ బెంజికారు అంట.నమ్ముతారా?. మరి ఆలోచన చేయమని అడుగు తున్నా అని సీఎం జగన్ ప్రసంగించారు.విశ్వసనీయతకు, విలువలకు అర్థం చెప్పింది మీ బిడ్డ అన్నారు సీఎం జగన్. మంగళగిరి ఎన్నికల ప్రచారంలో భాగంగా చంద్రబాబు పాలనపై విమర్శించారు

# ఇసీ ఉత్తర్వులపై ఒకరోజు స్టే

**- 13 తరవాతే పథకాలకు నిధుల విడుదల - హైకోర్టు ఆదేశాల మేరకు అధికారుల ఏర్పాట్లు**

**అమరావతి,మే10:** రైతులకు పెట్టుబడి రాయితీ (ఇన్‌పుట్ సబ్సిడీ), విద్యా దీవెన, చేయూత, ఆసరా, ఈబీసీ నేస్తం పథకాల నిధులను ఈ నెల 11 నుంచి 13వ తేదీ వరకు లబ్ధిదారులకు జమచేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అంటే 13న ఎన్నికలు పూర్తయిన తరవాతనే పంపిణీ చేపట్టాలని సూచించింది. మరోవైపు ఈ నెల 13న ఓటింగ్ ముగిసేవరకు ఈ పథకాలకు సంబంధించిన నిధులను జమచేయవద్దంటూ ఈసీ ఈనెల 9న ఇచ్చిన ఉత్తర్వులను 10 వరకు తాత్కాలికంగా పక్కనపెట్టింది. నిధుల పంపిణీకి ఏవిధంగాను ప్రసార మాధ్యమాల ద్వారా ప్రచారం చేయవద్దని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘం జారీ చేసిన ప్రవర్తన నియమావళిని అతిక్రమించేలా వేడుకలు నిర్వహించవద్దని.. నేతల జోక్యం లేకుండా చూడాలని తేల్చిచెప్పింది.

## ఎపిలో అక్రమ ఇసుక తవ్వకాలపై సుప్రీం ఆగ్రహం

**తక్షణమే ఆపివేయాలని ప్రభుత్వానికి ఆదేశం**

**ప్రభుత్వ వివరణ కాగితాలకే పరిమితం అయ్యిందని వెల్లడి**

**క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లాలని అధికారులకు హుకూం**

**న్యూఢిల్లీ,మే10:** ఏపీలో అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేయాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. రాష్ట్ర ప్రభుత్వ అధికారులు మైనింగ్ జరిగే ప్రదేశానికి వెళ్లాలని స్పష్టం చేసింది. కేంద్ర పర్యావరణ మంత్రిత్వశాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయిలో పర్యటించి తగిన చర్యలు తీసుకోవాలని ధర్మాసనం ఆదేశించింది. అక్రమ మైనింగ్ జరుగుతున్న ప్రదేశాలను ఇప్పటికే గుర్తించినందున తవ్వకాలు నిలిపివేశారా? లేదా? అనేది తనిఖీ చేయాలని సూచించింది. అక్రమ మైనింగ్‌పై చర్యలు తీసుకున్నామన్న రాష్ట్ర ప్రభుత్వ వాదనను సర్వోన్నత న్యాయస్థానం తోసిపుచ్చింది. మీ చర్యలు అన్నీ కాగితాలపైనే ఉన్నాయని.. క్షేత్రస్థాయిలో కనిపించవని న్యాయమూర్తి జస్టిస్ అభయ్ ఎస్ ఓఖా ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అక్రమ తవ్వకాలు వెంటనే ఆపాలని.. అనుమతి ఉన్న చోట కూడా యంత్రాలను ఉపయోగించ వద్దని గత నెల 29న సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఆ తర్వాత కూడా తవ్వకాలు జరిగాయంటూ తేదీ, సమయం, ఇసుక రవాణా చేస్తున్న వాహనాల ఫొటోలను ఎన్జీవో నేత నాగేంద్రకుమార్ అత్యున్నత న్యాయస్థానం ముందుంచారు. అక్రమ ఇసుక తవ్వకాలకు సంబంధించి జగన్ ప్రభుత్వంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. తక్షణమే అక్రమ ఇసుక తవ్వకాలు నిలిపివేయాలని రాష్ట్ర సర్కార్‌కు సుప్రీం ఆదేశాలు జారీ చేసింది. అక్రమ ఇసుక తవ్వకాలను తక్షణం నిలిపివేయడానికి వెంటనే అధికారుల బృందాలను క్షేత్రస్థాయికి పంపాలని ఉన్నతన్యాయస్థానం ఆర్డర్స్ పాస్ చేసింది. కేంద్ర పర్యావరణ, అటవీశాఖ అధికారులు కూడా క్షేత్రస్థాయికి వెళ్లి అక్రమ ఇసుక తవ్వకాలు ఆపేశారా? లేదా? అన్నది తనిఖీ చేయాలని ఆదేశించింది.ఇసుక అక్రమాలపై వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకుంటామని ఏపీ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌ను సుప్రీం ధర్మాసనం తిరస్కరించింది. ఏపీ ప్రభుత్వం చర్యలన్నీ కాగితాలకే పరిమితమని.. ఆ విషయం తమకు తెలుసని న్యాయస్థానం పేర్కొంది. వచ్చే గురువారం నాటికి అంటే మే 16న అక్రమ ఇసుక తవ్వకాల నిలిపివేతపై తీసుకున్న చర్యలను అఫిడవిట్ రూపంలో సమర్పించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశించినా ఏపీలో ఇసుక అక్రమాలు ఆగడం లేదంటూ ప్రతివాది నాగేంద్ర కుమార్ ఆధారాలతో సహా కోర్టుకు సమర్పించారు. నాగేంద్ర కుమార్ పేర్కొన్న ప్రదేశాల్లో అక్రమ ఇసుక తవ్వకాలను వెంటనే నిలిపివేసేలా చర్యలు తీసుకొని తరువాత సుప్రీంకు నివేదించాలని ధర్మాసనం స్పష్టం చేసింది. ప్రతివాది నాగేంద్ర కుమార్ తరపున సుప్రీంలో సీనియర్ కౌన్సిల్ సిద్దార్థ లూత్రా వాదనలు వినిపించారు.

## ప్రజ్వల్ రేవణ్ణ కేసులో కొత్త ట్విస్ట్

**ఎదురు తిరిగిన ఫిర్యాదు చేసిన మహిళ**

**బెదిరిస్తేనే ఫిర్యాదు చేశానని వాంఙ్మూలం**

**బెంగళూరు,మే10:** హాసన ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ అభ్యంతరక వీడియోల వ్యవహారంలో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఆయనపై నమోదైన లైంగిక దౌర్జన్యాల కేసులో ఫిర్యాదు చేసిన ఓ మహిళ మాట మార్చింది. పోలీసుల ముసుగులో వచ్చిన కొందరు వ్యక్తులు తనను బెదిరించి తప్పుడు కేసు పెట్టేలా ఒత్తిడి చేశారని సదరు మహిళ వెల్లడించిందని జాతీయ మహిళా కమిషన్ తెలిపింది. దీనిపై కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి స్పందించారు. పత్యేక దర్యాప్తు బృందాన్ని ఆయన తీవ్రంగా తప్పుపట్టారు. సిట్ అధికారులు ఆ మహిళలను బెదిరించారన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా వాంగ్మూలాలు ఇవ్వకపోతే.. వ్యభిచారం కేసు నమోదు చేస్తామని భయపెట్టినట్లు తీవ్ర ఆరోపణలు చేశారు. 'కిడ్నాప్‌నకు గురైన మహిళను మీరు ఎక్కడ ఉంచారు..? ఆమెను ఎందుకు కోర్టులో ప్రవేశపెట్టలేదు..?' అని ప్రశ్నించారు. కుమారస్వామి చేసిన ఆరోపణలపై కర్ణాటక హోం మంత్రి జి.పరమేశ్వర స్పందించారు. జేడీఎస్ నేతలు చేసే అన్ని ఆరోపణలకు సమాధానం ఇవ్వాల్సిన అవసరం లేదన్నారు. సిట్ దర్యాప్తు నిర్వహిస్తోందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశాన్ని సీరియస్‌గా తీసుకుందని చెప్పారు. జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణపై నమోదైన లైంగిక దౌర్జన్యం కేసుకు సంబంధించి అక్కడి పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేశారు. హాసనకు చెందిన జేడీఎస్ మహిళా కార్యకర్త ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ప్రజ్వల్‌పై అత్యాచారం కేసు నమోదు చేశారు. వీటితోపాటు అసభ్యంగా ప్రవర్తించడం, బెదిరించి అభ్యంతరకర ఫొటోలు తీయడం వంటి అభియోగాలు మోపారు. ప్రస్తుతం ప్రజ్వల్ విదేశాలకు పారిపోయారు. అతడిని రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోందని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించిన సంగతి తెలిసిందే. వారికి తెలియకుండా నిందితుడు దేశం విడిచి పారిపోయే అవకాశం లేదన్నారు. ఈ క్రమంలో అతడి దౌత్య పాస్‌పోర్టును రద్దు చేయాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేశానని చెప్పారు.

## 4,44,216 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్

**అత్యధికంగా నెల్లూరులో 22,650 పోస్టల్ ఓట్లు నమోదు**

**ప్రధాన ఎన్నికల అధికారి ముకేశ్‌కుమార్ మీనా**



**అమరావతి,మే10:** రాష్ట్ర వ్యాప్తంగా 4,44,216 మంది ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ వినియోగించుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ ప్రధాన ఎన్నికల అధికారి (సీఈవో) ముకేశ్‌కుమార్ మీనా తెలిపారు. మే 4 నుంచి నుంచి 9వ తేదీ వరకు 6 రోజుల పాటు పోస్టల్ ఓటింగ్ పక్రియ కొనసాగిందన్నారు. నెల్లూరు పార్లమెంటు పరిధిలో అత్యధికంగా 22,650 పోస్టల్ ఓట్లు నమోదు కాగా... అత్యల్పంగా అమలాపురం పార్లమెంటు పరిధిలో 14,526 ఓట్లు పోలైనట్లు తెలిపారు. పోలైన పోస్టల్ బ్యాలెట్లను స్టాం÷-రగ్ రూమ్‌లకు తరలిస్తున్నట్లు చెప్పారు. అనంతపురం, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు సహా 14 నియోజకవర్గాల్లో వందశాతం వెబ్‌కాస్టింగ్ నిర్వహించాలని నిర్ణయించినట్లు సీఈవో పేర్కొన్నారు. ఎంపిక చేసిన నియోజకవర్గాల్లో అన్ని సౌకర్యాలు ఉండేలా 28 మోడల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. పల్నాడు సహా సున్నితమైన ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల్లో రెండేసి సీసీ కెమెరాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. సీఈవో కార్యాలయంతోపాటు అన్ని జిల్లాల్లోని కంట్రోల్ రూమ్‌ల ద్వారా పోలింగ్ తీరును పర్యవేక్షిస్తామని ముకేశ్‌కుమార్ మీనా స్పష్టం చేశారు.

## నగరంలో సంక్రాంతి సందడి

**ఓటేసేందుకు సొంతూర్లకు సెటిలర్లు**

**కిటకిటలాడిన బస్ స్టాండ్లు**

**హైదరాబాద్,మే10:**ఏపీలో ఈనెల 13న శాసనసభ, లోక్‌సభ ఎన్నికలు ఉండటంతో ఓటు హక్కు వినియోగించుకునేందుకు హైదరాబాద్‌లో నివసించే ఏపీ వాసులంతా తమ స్వగ్రామాలకు తరలివెళ్తున్నారు. దీంతో నగరంలో సంక్రాంతి నాటి పరిస్థితుల కనిపిస్తున్నాయి. వరుసగా మూడు రోజులు సెలవులు కావడంతో నగరంలో ఉంటున్న వారు ఓటేసేందుకు సొంతూళ్లకు బయలుదేరారు. ప్రజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం.. ఒక్క ఓటుతో తలరాతలు మారుతుంటాయి. అంతటి విలువైన ఓటును నిర్లక్ష్యం చేయవద్దంటున్నారు హైదరాబాద్‌లో స్థిరపడిన ఏపీ ఓటర్లు. జంట నగరాల నుంచి ఒకేసారి ఎక్కువ సంఖ్యలో ప్రజలు ఓట్ల పండుగకు వెళ్తుండటంతో రైళ్లు, బస్సులు కిటకిటలాడుతున్నాయి. అయినా.. రాష్ట్ర భవిష్యత్ కోసం ఎలాగైనా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని స్పష్టం చేస్తున్నారు. నిజాయతీ, విలువలు ఉన్న నాయకులకే పట్టం కడతామని చెబుతున్నారు. స్వగ్రామాలకు వెళ్లేందుకు ఆర్టీసీ, ప్రైవేటు బస్సులు, రైళ్లను ఎంచుకుంటున్నారు.

## మీ ముఖం తెల్లగా కాంతివంతంగా

# ఉండాలంటే



ఇంటిపట్టున ఉంటే ముఖం బాగున్నట్లు బయటతిరుగుతుంటే కాస్త నల్లబడుతున్నట్లు అనిపిస్తుంది. పైగా అందరూ ఎందుక అలా నల్లపూస వైపుతున్నావు అని కామెంట్ చేసిన చాలా బాధనిపి స్తుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో ఉద్యోగాలని, చదువులని బయటకు వెళ్లని తప్పని స్థితి అలాంట ప్పుడు మన ఇంట్లో ఉండే ఈ చిట్కాలతో ముఖాన్ని కాంతివంతంగా చేసుకోవచ్చు అవేమిటో చూస్తేద్దామా టేబుల్ స్పూను పంచదార పొడిలో స్పూను వేడినీళ్లు పోసి కలపాలి. దీన్లో రెండు టీస్పూన్ల పచ్చిపాలు, స్పూను అలోవెరా జెల్ వేసి కలపాలి. శుభ్రంగా కడిగిన ముఖానికి ఈ మిశ్రమాన్ని రాసి మర్దన చేయాలి. పది నిమిషాలపాటు ఆరనిచ్చి కడిగేయాలి. వారానికి మూడుసార్లు ఈ ప్యాక్ వేయడం వల్ల తేమ అంది, చర్మం పట్టులా నిగారింపుతో మెరుపులీనుతూ కనిపిస్తుంది. మన కూరల్లో వాడే జీలకర్ర ముఖవర్ఛస్సుకు చాలా బాగా ఉపయోగపడుతుంది. జీకర్ర రెండు కప్పుల నీళ్లో మరిగించి ఆ నీటితో ముఖం కడుక్కుంటే వృద్ధాప్య లక్షణాలను నివారిస్తుంది. ఇందులో ఉండే విటమిన్ 'ఈ' వృద్ధాప్యానికి కారణమయ్యే ఫ్రీ రాడికల్స్‌ను ఎదుర్కోవడానికి యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. అంతే కాదు! జీలకర్ర గింజలు మొటిమలు, వాటి తాలుకా మచ్చలు, తామర, సోరియాసిస్ వంటి చర్మ రుగ్మతలకు చికిత్స చేయడంలో సహాయపడుతుంది. టాక్సిన్స్‌ను కూడా తొలగిస్తుంది తద్వారా చందమామలాంటి ప్రకాశవం తమైన ముఖం మీ సొంతం అవుతుంది. మంచి ఫలితాల కోసం క్రమం తప్పకుండా చేయండి. అలాగే ముఖం అందంగా ఉన్న జుట్టు డల్‌గా ఊడిపోతున్న అందంగా కనిపించరు కదా వీటితో పాటు మీ మిమల్ని మరింత అందంగా కనిపించేలా చేసేందుకు మీ శిరోజాలను ఈ చిట్కాతో సంరక్షించుకోండి.

**జుట్టు రాలడాన్ని తగ్గించే డికాషన్....**మరుగుతున్న రెండు గ్లాసుల నీటిలో మూడు టేబుల్ స్పూన్ల టీపొడి, పది గులాబీ పువ్వులు వేసి పదినిమిషాలపాటు మరిగించాలి. తరువాత చల్లారనిచ్చి వడగట్టి డికాషన్‌ను సీసాలో పోయాలి. తలస్నానం చేసిన జుట్టుకు ఈ డికాషన్‌ను పట్టించి, టవల్ చుట్టుకోవాలి. నీటితో కడగకూడదు. ఇది కండీషనర్‌లా పనిచేసి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుంది.

## వానాకాలం నొప్పులెందుకో..


కొందరికి వానాకాలంలో కీళ్ల నొప్పులు తలెత్తుతుంటాయి. దీనికి కారణమేంటన్నది కచ్చితంగా తెలియదు. పరిశోధనల్లోనూ స్పష్టంగా బయటపడలేదు. కొన్ని పరిశోధనలు అవునంటే, కొన్ని కాదంటున్నాయి. అయితే వాతావరణంలో మార్పులు కీళ్ల నొప్పులకు కారణం కావొచ్చని నిపుణులు భావిస్తుంటారు. వానలు కురవటానికి ముందు వాతావరణంలో గాలి పీడనం తగ్గుతుంది. అప్పుడు శరీరం మీద గాలి పీడనం తక్కువగా పడుతుంది. ఫలితంగా కండరాలు, కండర బంధనాలు, కీళ్ల చుట్టూ ఉండే ఇతర కణజాలాలు వ్యాకోచిస్తాయి. దీంతో కీళ్ల మీద ఒత్తిడి పెరిగి నొప్పికి దారితీయొచ్చు. కీళ్లనొప్పులు, ఇతరత్రా దీర్ఘకాల నొప్పులతో బాధపడేవారు ఇలాంటి అసౌకర్యానికి గురవుతుంటారు. వాతావరణం సద్దుమణిగాక గాలి పీడనమూ సర్దుకుంటుంది. నొప్పులూ తగ్గుతాయి. ఇదొక్కటే కాదు, ఇతరత్రా అంశాలూ నొప్పులకు కారణం కావొచ్చు. వానలు పడుతున్నప్పుడు బయటకు వెళ్లటం కుదరకపోవచ్చు. ఎక్కువసేపు ఇంట్లోనే ఉండాల్సి వస్తుంది. ఎక్కువసేపు కదలకుండా కూర్చుంటే కండరాలు, కీళ్లు బిగుసుకుపోయి నొప్పి పుట్టొచ్చు. ఆకాశం మబ్బు పట్టినప్పుడు మూడ్ కూడా మారిపోవచ్చు. నొప్పుల వంటి ప్రతికూల అంశాల మీదికి దృష్టి మళ్లొచ్చు. నొప్పుల గురించి ఆలోచిస్తుంటే అవి మరింత ఎక్కువవుతాయి కూడా. 'వానలు పడుతున్నాయి, ఇక నొప్పులు మొదలవుతాయి' అనే భావన కూడా నొప్పులు తీవ్రం కావటానికి కారణం కావొచ్చు.

తగ్గించుకునేదెలా? పరిశోధనల్లో రుజువైనా, కాకపోయినా వాతావరణం మారినప్పుడు కీళ్ల నొప్పులు వేధిస్తుంటే ఉపశమనం కోసం కొన్ని జాగ్రత్తలు తీసుకోవటం మంచిది. క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి. దీంతో కండరాలు, ఎముకలు బలోపేతమై కీళ్ల మీద ఒత్తిడి తగ్గుతుంది. ఒకేదగ్గర కూర్చోవటం కన్నా అటూఇటూ నడవటం మేలు. ఆరుబయటకు వెళ్లటం కుదరకపోతే ఇంట్లోనైనా నడవాలి. ట్రెడ్‌మిల్ మీద నడిచినా మంచిదే. బరువు పెరిగితే కీళ్లు, మోకీళ్లు, తుంటి మీద ఎక్కువ భారం పడుతుంది. నొప్పులూ పెరుగుతాయి. కాబట్టి అధిక బరువుంటే తగ్గించుకునే ప్రయత్నం చేయాలి. మామూలు బరువుతో ఉంటే పెరగకుండా చూసుకోవాలి. నొప్పులు తగ్గటానికి వేడి కాపడం తోడ్పడుతుంది. గోరు వెచ్చటి నీటిని సీసాలో పోసి, నొప్పి ఉన్నచోట అద్దుకోవచ్చు. తువ్వాలును వేడి నీటిలో ముంచి, పిండి అయినా అద్దొచ్చు. వీలుంటే హీటింగ్ ప్యాడ్స్ వాడుకోవచ్చు. గోరు వెచ్చటి నీటితో స్నానం చేసినా ఉపశమనం లభిస్తుంది. ఒంట్లో నీటి శాతం తగ్గితే కీళ్ల కదలికలు సరిగా సాగవు. కాబట్టి వానాకాలమైనా తగినంత నీరు తాగాలి. రోజంగా అప్పుడప్పుడూ నీరు తాగటం మరీ మంచిది.

## జీవక్రియా వేగాన్ని...

# పెంచేదెలా?

పనులు, వ్యాయామం చేస్తున్నప్పుడే కాదు.. కూర్చున్నప్పుడు, విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు, చదువుతున్నప్పుడు కూడా ఒంట్లో కేలరీలు ఖర్చవుతాయి. ఇదో నిరంతర ప్రక్రియ. గుండె కొట్టుకోవటం, శ్వాస తీసుకోవటం వంటి పనులన్నింటికీ శక్తి అవసరం. ఇందుకోసం శరీరం కేలరీలను వినియోగించుకుంటుంది. ఇలా శరీరం నిరంతరం కేలరీలను వినియోగించుకోవటాన్ని జీవక్రియ (మెటబాలిజమ్) అంటాం. మరి దీన్ని పెంచుకునే మార్గమేదైనా ఉందా? శరీరం పనిచేయటానికి అవసరమైన కనీస కేలరీల సంఖ్యను మూల జీవక్రియా వేగం (బేసల్ మెటబాలిక్ రేట్- బీఎంఆర్) అంటారు. ఇది అందరిలో ఒకేలా ఉండదు. వయసు, ఎత్తు, బరువు, ఆడ, మగ, కండరం-కొవ్వు నిష్పత్తి, జన్యువుల వంటి వాటిని బట్టి మారిపోతూ ఉంటుంది. ఆన్‌లైన్‌లో కనిపించే చాలా బీఎంఆర్ కాలిక్యులేటర్లు హారిస్ బెనెడిక్ట్ సూత్రం ప్రకారం మూల జీవక్రియా వేగాన్ని పేర్కొంటాయి. స్మార్ట్‌వాచ్‌ల వంటివీ ఈ సూత్రం ప్రకారమే రోజుకు ఎన్ని కేలరీలను ఖర్చు చేస్తున్నామో చూపిస్తాయి. ఇలాంటి టూల్స్, పరికరాలు పేర్కొనే జీవక్రియా వేగం ఉజ్జాయింపే గానీ అదే కచ్చితమని అనుకోవటానికి లేదు. సాధారణంగా విశ్రాంతి సమయంలో నిమిషానికి ఒక కేలరీ ఖర్చువుతుందని చెప్పుకోవచ్చు. చాలామందిలో రోజుకు ఖర్చయ్యే కేలరీల్లో 60% నుంచి 70% వరకు మూల జీవక్రియా సూచికి సంబంధించిందే. మిగతా కేలరీలు నడవటం, రోజువారీ పనులు చేస్తున్నప్పుడు వినియోగమవుతాయి. అదే వ్యాయామం చేసినట్టయితే ఇంకాస్త ఎక్కువగా కేలరీలు ఖర్చవుతాయి.



**కండర వృద్ధితో పెంపు...** మూల జీవక్రియా వేగాన్ని పెంచుకోవచ్చు. ఇందుకోసం చేయాల్సిందల్లా కండరాల మోతాదును పెంచుకోవటం. శరీరం ఎక్కువ శక్తిని వినియోగించుకోవటానికి కండరాలు తోడ్పడతాయి. కండర మోతాదు ఎక్కువగా ఉంటే విశ్రాంతి సమయంలోనూ కేలరీలు అధికంగా ఖర్చువుతాయి. అందువల్ల బరువు తగ్గటానికి ప్రయత్నించేవారు కండరాన్ని కాపాడుకోవటం చాలా ముఖ్యం. బరువు తగ్గే ప్రయత్నంలో కండర మోతాదు తగ్గితే జీవక్రియా వేగమూ నెమ్మదిస్తుంది. దీంతో బరువు తగ్గటం అటుంచి, పెరిగే ప్రమాదముంది. కాబట్టి వ్యాయామం చేయటం మంచిది. ఇది కేలరీలు ఖర్చవ్వటానికే కాదు.. శక్తిని వినియోగించుకునే కండరాలు పుంజుకోవటానికీ తోడ్పడుతుంది. తగినంత ప్రొటీన్ తినటమూ ముఖ్యమే. ఇంది కండర వృద్ధికి దోహదం చేస్తుంది. అలాగే ఒత్తిడిని తగ్గించుకోవాలి. కంటి నిండా నిద్రపోవాలి.

## అల్పాహారం 8 గంటల్లోపే!




ఏం తింటున్నామనేదే కాదు, ఎప్పుడు తింటున్నామన్నదీ ముఖ్యమే. ఉదయం అల్పాహారం విషయంలో దీనికి మరింత ప్రాధాన్యముందని ఐఎస్‌గ్లోబల్ అధ్యయనం పేర్కొంటోంది. ఉదయం 9 గంటల తర్వాత అల్పాహారం చేసినవారితో పోలిస్తే ఉదయం 8 గంటల్లోపే టిఫిన్ తిన్నవారికి మధుమేహం ముప్పు 59% వరకు తగ్గుతున్నట్టు తేలింది మరి. అనారోగ్యకరమైన ఆహారం, శారీరక శ్రమ చేయకపోవటం, పొగ తాగటం వంటి కారకాలు టైప్ 2 మధుమేహం ముప్పు పెరిగేలా చేస్తుంటాయి. వీటికిప్పుడు మరోటీ జోడించుకోవాల్సిన తరుణం ఆసన్నమైంది. అదే ఆహారం తినే సమయం. నిజంగానే తిండి వేళలు జీవ గడియారం (సర్కేడియన్ రిథమ్), రక్తంలో గ్లూకోజు, కొలెస్ట్రాల్ మోతాదుల నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే కొన్ని అధ్యయనాలే తిండి వేళల మీద దృష్టి సారించాయి. ఈ నేపథ్యంలో ఆహార వేళల మధ్య ఎడమ, తినే సమయం, టైప్2 మధుమేహం మధ్య సంబంధాన్ని గుర్తించటానికి ఐఎస్‌గ్లోబల్ పరిశోధకులు ప్రయత్నించారు. మొత్తం 1,03,312 మంది ఆహార అలవాట్లను విశ్లేషించారు. తొలి రెండేళ్ల సగటు ఆహార పద్ధతుల ఆధారంగా ఏడేళ్లకు పైగా వారి ఆరోగ్య తీరుతెన్నులను పరిశీలించారు. వీరిలో కొత్తగా 963 మంది మధుమేహం బారినపడగా.. రోజూ ఉదయం 9 గంటల తర్వాత అల్పాహారం చేసినవారికి ముప్పు గణనీయంగా ఎక్కువగా ఉంటున్నట్టు తేలింది. శారీరకంగా చూస్తే ఇది సబబే. ఎందుకంటే అల్పాహారం మానేయటం వల్ల గ్లూకోజు, కొలెస్ట్రాల్ నియంత్రణ గతి తప్పుతుంది. ఇన్సులిన్ హార్మోన్ మోతాదులూ అస్తవ్యస్తమయ్యే అవకాశమూ ఉంది. అల్పాహారమే కాదు. రాత్రి భోజనం ఆలస్యంగా చేసేవారికీ.. అంటే రాత్రి 10 గంటల తర్వాత తినేవారికీ మధుమేహం ముప్పు పెరుగుతున్నట్టు పరిశోధకులు గుర్తించారు. తక్కువ తక్కువగా రోజుకు ఐదు సార్లు తినేవారికైతే ముప్పు తగ్గుతున్నట్టు బయటపడింది. అలాగే ఎక్కువసేపు ఉపవాసం ఉన్నవారి విషయంలోనూ ఉదయం 8 గంటల్లోపు అల్పాహారం, పెందలాడే రాత్రి భోజనం చేస్తేనే మంచి ఫలితం కనిపిస్తున్నట్టు తేలటం గమనార్హం. రోజులో తొలి ఆహారం ఉదయం 8 గంటల్లోపు, రాత్రి ఆహారం సాయంత్రం 7 లోపు చేస్తే మధుమేహం ముప్పు తగ్గటానికి తోడ్పడుతున్నట్టు ఈ అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయని పరిశోధకులు వివరిస్తున్నారు. ఇలాంటి ఆహార పద్ధతితో రొమ్ము, ప్రొస్టేట్ క్యాన్సర్ ముప్పు తగ్గుతున్నట్టూ ఐఎస్‌గ్లోబల్ గతంలో నిర్వహించిన అధ్యయనంలోనూ వెల్లడైంది. మొత్తమ్మీద మధుమేహం, ఇతర సమస్యల నివారణకు ఆహారం, జీవ గడియారం, ఆరోగ్యం మధ్య సంబంధం (క్రోనోన్యూటిషన్) బలమైన ప్రభావం చూపుతున్నట్టు రుజువవుతోంది.

# పనుల వేగంతో క్యాన్సర్ దూరం!



ఇంటిపని వేగంగా చేస్తున్నారా? షాపింగ్ మాల్‌లో చాలా బరువైన వస్తువులను మోస్తున్నారా? వేగంగా నడుస్తున్నారా? పిల్లలతో కలిసి వేగంగా ఆడుకుంటున్నారా? అయితే క్యాన్సర్ ముప్పు తగ్గించుకున్నట్టే. రోజులో అప్పుడప్పుడూ వేగంగా చేసే ఇలాంటి పనులకు సిడ్నీ యూనివర్సిటీ పరిశోధకులు పెట్టిన పేరు 'విగరస్ ఇంటర్‌మిటెంట్ లైఫ్‌స్టైల్ ఫిజికల్ యాక్టివిటీ' (వీఐఎల్‌పీఏ) అని. ఒక నిమిషం కన్నా తక్కువసేపు వేగంగా చేసే ఇలాంటి శారీరక శ్రమతో కొన్ని క్యాన్సర్ల ముప్పు 32% వరకూ తగ్గుతుండటం గమనార్హం. వ్యాయామం చేయని 22వేల మంది ఆరోగ్య సమాచారాన్ని ఏడేళ్ల పాటు పరిశీలించి శాస్త్రవేత్తలు ఈ విషయాన్ని గుర్తించారు. శారీరక శ్రమ చేయనివారితో పోలిస్తే దీన్ని కేవలం నాలుగు నిమిషాల సేపు చేసినా క్యాన్సర్ ముప్పు గణనీయంగా తగ్గుతున్నట్టు కనుగొన్నారు. అత్యధిక వేగంగా చేసే హెచ్ఐఐటీ వ్యాయామ పద్ధతి సూత్రాలు వీఐఎల్‌పీకీ కొంతవరకు వర్తిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. వ్యాయామం, శారీరక శ్రమ చేయనివారికి రొమ్ము, ఎండోమెట్రియల్, పెద్దపేగు క్యాన్సర్ల వంటి వాటి ముప్పు పెరుగుతున్నట్టు ఇప్పటికే తేలింది. కానీ కాసేపు వేగంగా చేసే పనుల ప్రభావం గురించే తెలియదు. "మధ్యవయసు వారిలో చాలామంది రోజూ వ్యాయామం చేయరు. ఇది క్యాన్సర్ ముప్పు పెరిగేలా చేస్తుంది. అయితే నడక, మెట్లు ఎక్కటం వంటి వాటిని గుర్తించే స్మార్ట్‌వాచ్‌ల రాకతో అప్రయత్నంగా వేగంగా చేసే పనులను గుర్తించటం సాధ్యమైంది. ఇలాంటి పనులను కొద్ది నిమిషాల సేపు చేసినా మొత్తంగా క్యాన్సర్ల ముప్పు 18% వరకు తగ్గుతోంది. కొన్ని క్యాన్సర్ల ముప్పు 32% వరకూ తగ్గుతోంది" అని అధ్యయనానికి నేతృత్వం వహించిన ప్రొఫెసర్ స్టమటకిస్ చెబుతున్నారు. అప్పుడప్పుడూ వేగంగా చేసే పనులతో శరీర కదలికల వేగం పుంజుకోవటం, గుండె-ఊపిరితిత్తుల సామర్థ్యం ఇనుమడించటం క్యాన్సర్ ముప్పు తగ్గటానికి దోహదం చేస్తుండొచ్చని భావిస్తున్నారు. శారీరక శ్రమతో ఇన్సులిన్ గ్రాహకత్వం పెరగటం, దీర్ఘకాల వాపు ప్రక్రియ తగ్గటమూ దీనికి కారణం కావొచ్చని అనుకుంటున్నారు. ఇంటి పనులు వేగంగా చేయటానికి ఎలాంటి ఖర్చూ కాదని, అందువల్ల క్యాన్సర్ ముప్పును తగ్గించుకోవటానికిది ఒక సాధనంగా ఉపయోగపడగలదని భావిస్తున్నారు.

## గర్భిణుల పోషణ లేవిపిల్లలకు శాపం!



పెద్దయ్యాక జబ్బుల గురించి ఆలోచిస్తుంటాం గానీ దీనికి బీజం మనం తల్లి కడుపులో ఉండగానే పడుతుంది. ముఖ్యంగా తల్లికి సరైన పోషణ లభించకపోతే పుట్టబోయే పిల్లల మీద గణనీయ మైన ప్రభావం చూపుతుంది. అయినా ప్రపంచవ్యాప్తంగా గర్భిణుల్లో పోషణలేమి ఇప్పటికీ సమస్యగానే మిగిలిపోయింది. గర్భధారణ సమయంలో తగినంత పీచు పదార్థం తీసుకోకపోతే పిల్లల మెదడులోని నాడుల పనితీరు దెబ్బతింటున్నట్టు జంతువుల మీద నిర్వహించిన అధ్యయ నాలు చెబుతున్నాయి. మనుషుల్లోనూ ఇలాంటి ప్రభావమే కనిపిస్తున్నట్టు జపాన్ పరిశోధకులు తొలిసారిగా గుర్తించారు. గర్భధారణ సమయంలో పోషణలేమికీ పిల్లల్లో నాడుల అభివృద్ధి ఆలస్యం కావటానికీ సంబంధం ఉంటున్నట్టు తమ అధ్యయనం మరోసారి నిరూపించిందని యూనివర్సిటీ ఆఫ్ యమనషికి చెందిన డాక్టర్ కునియో మియాకే చెబుతున్నారు. గర్భిణుల్లో చాలామంది ఆహారం ద్వారా తగినంత పీచు పదార్థం తినరు. దీని ప్రభావం ఎలా ఉంటుందో గుర్తించటానికి పరిశోధకులు ప్రయత్నించారు. గర్భధారణ సమయంలో పీచు తగినంత తిన్న వారికి పుట్టిన పిల్లలతో పోలిస్తే, పీచు తక్కువగా తిన్నవారికి పుట్టినవారి మెదడులోని ఆయా భాగాల్లో నాడుల అభివృద్ధి మందగించినట్టు తేలింది. వీరిలో సంభాషణ, సమస్యల పరిష్కారం, వ్యక్తి-సామాజిక నైపుణ్యాలు తక్కువగా ఉంటున్నట్టు బయటపడింది. శరీరంలో చిన్న కండరాల సమన్వయంతో పాటు పెద్ద అవయవ భాగాల కదలికలు, సమన్వయం కూడా ఆలస్యమైనట్టు గుర్తించారు. పిల్లల్లో మున్ముందు సమస్యలు తలెత్తకుండా చూసుకోవటానికి గర్భిణులకు ఆహారం విషయంలో మార్గదర్శకాలు అవసరమని ఈ అధ్యయన ఫలితాలు సూచిస్తున్నాయి.

# కెప్టెన్సీ నుంచి తప్పుకోనున్న కేఎల్ రాహుల్?




ఐపీఎల్‌లో లక్నో సూపర్ జెయింట్‌తో కేఎల్ రాహుల్ భవిష్యత్తు అయోమయంలో పడింది. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓటమి తర్వాత అతను జట్టు కెప్టెన్సీ నుంచి తప్పుకునే అవకాశాలు బలంగా ఉన్నాయి. భవిష్యత్తులో జరిగే మ్యాచ్‌ల్లో బ్యాట్స్‌మెన్ పాత్రలో మాత్రమే ఆడడం చూడొచ్చు. లక్నో ప్రస్తుతం %ఖూూ% 2024 కోసం ప్లేఆఫ్ రేసులో ఉంది. జట్టుకు రెండు లీగ్ మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ఈ రెండు గెలిస్తే వరుసగా మూడో సీజన్‌లో ప్లేఆఫ్స్‌లో స్థానం పొందవచ్చు. కానీ జట్టు నెట్ రన్ రేట్ చాలా దారుణంగా ఉంది. ఒక్క ఓటమి ఎదురైనా.. ప్లే ఆఫ్ రేసులో వెనుకంజ వేయాల్సిందే. ఇదిలా ఉంటే, హైదరాబాద్‌పై ఓటమి తర్వాత జట్టు యజమాని సంజీవ్ గోయెంకా కోపంగా వ్యవహరించడం రాహుల్‌కు ఇబ్బంది కలిగించింది. %ఖూూ% 2022 మెగా వేలానికి ముందు రాహుల్‌ను 17 కోట్ల రూపాయలకు లక్నో తీసుకుంది. కెప్టెన్సీని అప్పగించింది. అతని కెప్టెన్సీలో జట్టు వరుసగా రెండు ప్లేఆఫ్‌లు ఆడింది. అయితే ఇప్పుడు ఐపీఎల్ 2025 మెగా వేలానికి ముందు అతడిని రిటైన్ చేసే అవకాశాలు చాలా తక్కువగా కనిపిస్తున్నాయి. మిగిలిన రెండు మ్యాచ్‌లకు ముందు రాహుల్ కెప్టెన్సీ నుంచి వైదొలిగి బ్యాటింగ్‌పై మాత్రమే దృష్టి సారిస్తారనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగే తదుపరి మ్యాచ్‌కి జట్టుకు ఐదు రోజుల సమయం ఉంది. ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ, మిగిలిన రెండు మ్యాచ్‌ల్లో బ్యాటింగ్‌పై మాత్రమే దృష్టి పెట్టాలని రాహుల్ భావిస్తున్నట్లు అర్థమవుతోంది. దీనికి యాజమాన్యానికి ఎలాంటి అభ్యంతరం ఉండదు.

# బ్యాటర్లకు దడ పుట్టించిన కావేరప్ప




రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుపై పంజాబ్ కింగ్స్ వారి ఫాస్ట్ బౌలర్ వి.కావేరప్ప అరంగేట్రం చేసింది. తొలి మ్యాచ్‌లోనే కావరప్ప తనదైన ముద్ర వేశాడు. అతను మంచి లైన్ లెంగ్త్‌లో బౌలింగ్ చేస్తూ 2 వికెట్లు తీశాడు. ఫాఫ్ డు ప్లెసిస్, విల్ జాక్వెస్ లాంటి బ్యాట్స్‌మెన్‌ల వికెట్లు పడగొట్టాడు. వి.కవరప్ప 4 ఓవర్లు బౌలింగ్ చేసి 36 పరుగులిచ్చి 2 వికెట్లు పడగొట్టాడు.పంజాబ్ కింగ్స్ 11 మ్యాచ్‌ల తర్వాత 25 ఏళ్ల ఫాస్ట్ బౌలర్ విద్వాత్ కవేరప్పను తమ జట్టులో చేర్చుకుంది. కెప్టెన్ సామ్ కుర్రాన్ తొలి ఓవర్ కవరప్పకు అప్పగించాడు. ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకొని బౌలింగ్ చేయడమే కాదు. బెంగళూరు కీలక బ్యాట్స్‌మెన్‌లను కూడా ఇబ్బంది పెట్టాడు. అయితే అతని బౌలింగ్‌లో క్యాచ్‌లు కూడా మిస్ అయ్యాయి. ఇది జరగకపోయి ఉంటే అరంగేట్రం మ్యాచ్‌లోనే వికెట్లు తీయగలిగేవాడు. విరాట్ కోహ్లి తన తొలి ఓవర్‌లోనే క్యాచ్ మిస్ చేశారు. లేకుంటే కవరప్ప ఆరంభంలోనే కోహ్లీపై వేటు వేసి ఉండేవాడు. పంజాబ్‌కు చెందిన ఏకైక విజయవంతమైన బౌలర్ కావరప్ప. అతడికితోడు కెప్టెన్ సామ్ కుర్రాన్ ఒక వికెట్ తీశాడు. మిగిలిన బౌలర్లలో ఎవరూ వికెట్లు తీయలేకపోయారు. దీంతో బెంగళూరు జట్టు భారీ స్కోరును అందుకోగలిగింది. విరాట్ కోహ్లీ 92 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. కోహ్లీ 7 ఫోర్లు, 6 సిక్సర్లు బాదాడు. విద్వత్ కావరప్ప కర్ణాటక రాష్ట్రానికి చెందిన ప్లేయర్. అతడికి 25 ఏళ్లు. విద్వత్ రైట్ ఆర్మ్ ఫాస్ట్ బౌలర్. అతను తన సొంత రాష్ట్రం కర్ణాటక తరపున దేశవాళీ క్రికెట్ ఆడతాడు. ఇది కాకుండా, అతను హుబ్లీ టైగర్, రెస్ట్ ఆఫ్ ఇండియా, సౌత్ జోన్ కోసం కూడా ఆడతాడు. 20 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌ల్లో 80 వికెట్లు తీశాడు. అతని అత్యుత్తమ బౌలింగ్ ఫిగర్ 53 పరుగులకు 7 వికెట్లు. ఈ ప్రదర్శన చూసిన పంజాబ్ అతడిని తమ జట్టులోకి తీసుకుంది. అదే సమయంలో, అతను 18 లిస్ట్-ఎ మ్యాచ్‌లలో 38 వికెట్లు తీశాడు. ఇది కాకుండా 13 టీ20 మ్యాచుల్లో 23 వికెట్లు తీశాడు.

# టీమిండియాలో పునరాగమనం కోసం ప్రాణాలను పణంగా పెట్టిన ఖలీల్ అహ్మద్



టీమిండియాకు ఆడటం అనేది ప్రతి భారతీయ క్రికెటర్ కల. అయితే.. కొంతమంది క్రికెటర్లు విజయం సాధిస్తుండగా, మరికొంత మంది నిరాశ చెందుతున్నారు. టీమిండియాలో అడుగుపెట్టి వారి స్థానాన్ని నిలబెట్టుకోలేక మళ్లీ తిరిగి పునరాగమనం చేయడానికి చాలా కష్టపడుతున్నారు కొందరు క్రికెటర్లు. అలాంటి క్రికెటర్లలో ఖలీల్ అహ్మద్ ఒకరు. తాజాగా.. టీ20 ప్రపంచకప్-2024కి ఎంపికైన టీమిండియా రిజర్వ్ ఆటగాళ్లలో ఖలీల్ ఉన్నాడు. 2019 తర్వాత ఖలీల్ మళ్లీ టీమిండియాలోకి వచ్చాడు. ఈ లెఫ్టార్మ్ బౌలర్ ప్రస్తుతం ఐపీఎల్ 2024లో ఢిల్లీ క్యాపిటల్స్ తరపున ఆడుతున్నాడు. ఈ సీజన్ లో మంచి ప్రదర్శన ఇస్తున్నాడు. ఈ క్రమంలో.. అతని ప్రదర్శన చూసి టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ, కోచ్ రాహుల్ ద్రవిడ్ అతనిపై విశ్వాసం ఉంచి టీ20 వరల్డ్ కప్ లో రిజర్వ్ ఆటగాడిగా ఎంపిక చేశారు. ప్రపంచకప్ రిజర్వ్ ఆటగాళ్లలో చోటు దక్కించుకోవడంపై ఖలీల్ సంతోషం వ్యక్తం చేశాడు. తాను పడ్డ కష్టానికి తగిన ప్రతిఫలం లభించిదని ఆవేదన వ్యక్తం చేశాడు.గత ఏడాది ఐపీఎల్ తర్వాత కేవలం ఒక వారం మాత్రమే విరామం తీసుకున్నానని.. నిరంతరం క్రికెట్ ఆడానని ఖలీల్ చెప్పాడు. ఒక ఫాస్ట్ బౌలర్‌కు ప్రాక్టీస్ ఎంత ముఖ్యమో.. విశ్రాంతి కూడా అంతే అవసరం. కానీ ఖలీల్ ప్రాక్టీస్ కోసం, మ్యాచ్‌లు ఆడటం కోసం తన ప్రాణాలను పణంగా పెట్టాడు. తన ఫ్రాంచైజీ ఢిల్లీ క్యాపిటల్స్ పోడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ, 'గత %ఖూూ% తర్వాత, నేను కేవలం ఒక వారం విరామం తీసుకున్నాను. నేను నా ప్రయాణాన్ని కొనసాగిస్తున్నాను. నేను అన్ని దేశవాళీ మ్యాచ్‌లు ఆడేలా చూసుకున్నాను.' అని తెలిపాడు. 'నాకు ఏమి జరిగినా అన్ని మ్యాచ్‌లు ఆడాలని నేను నిర్ణయించుకున్నాను. గత సంవత్సరం నేను మానసికంగా బాధపడ్డాను. అన్ని క్రికెట్ మ్యాచ్ లు ఆడాలని నిర్ణయించుకున్నాను. ఎందుకంటే నా జీవితం కేవలం క్రికెట్ మాత్రమే.' అని చెప్పుకొచ్చాడు. మరోవైపు.. ఐపీఎల్ ఆడటం వల్ల ఆత్మవిశ్వాసం వచ్చిందని ఖలీల్ చెప్పాడు. 'గత కొన్ని నెలలుగా గడిచిన మార్గంలో, ఏదో మంచి జరగబోతోందని నేను భావించాను. ఐపీఎల్ మ్యాచ్‌లు గడిచేకొద్దీ, నా ఆత్మవిశ్వాసం పెరుగుతూ వచ్చింది. నేను బాగా బౌలింగ్ చేస్తున్నానని గ్రహించాను. చివరికి నా పేరు వచ్చింది.' అన్నాడు. 'నేను టీవీలో ఇండియా ఆటను చూసినప్పుడల్లా, నేను ఈ స్థానంలో ఉంటే నేను ఏమి చేసేవాడిని అని ఆలోచించాను. అందుకోసం ప్రతి రోజు పోరాడేవాడిని.' అని పేర్కొన్నాడు.

# కోహ్లీ షాకింగ్ రనౌట్‌తో బిత్తరబోయిన పంజాబ్




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2024లో విరాట్ కోహ్లీ అద్భుతమైన ఫామ్‌లో ఉన్నాడు. కింగ్ కోహ్లీ బ్యాటింగ్‌తో పాటు ఫీల్డింగ్‌లోనూ మెరుస్తున్నాడు. గురువారం, మే 9, %ఖూూ% 2024 58వ మ్యాచ్ పంజాబ్ కింగ్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు మధ్య ధర్మశాలలో జరిగింది. ఈ మ్యాచ్‌లో విరాట్ తొలుత 92 పరుగులతో అద్భుత ఇన్నింగ్స్ ఆడి జట్టును 241 పరుగుల భారీ స్కోరుకు చేర్చాడు. ఆ తర్వాత ఫీల్డింగ్‌లోనూ జట్టుకు సహకారం అందించాడు. పంజాబ్ తుఫాన్ బ్యాట్స్‌మెన్ శశాంక్ సింగ్‌ను రనౌట్ చేసి ఆర్‌సీబీ విజయంలో కీలకపాత్ర పోషించాడు. తన అద్భుతమైన ఆటతీరుతో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డు కూడా గెలుచుకున్నాడు. పంజాబ్ కింగ్స్ ఇన్నింగ్స్ 14వ ఓవర్లో ఈ ఉత్తేజకరమైన రనౌట్ ఘటన చోటుచేసుకుంది. లాకీ ఫెర్గూసన్ వేసిన నాల్గవ బంతికి, శామ్ కుర్రాన్ రెండు పరుగులు తీసే క్రమంలో బంతిని మిడ్ వికెట్ వైపు బంతిని కొట్టాడు. బౌండరీపై బంతి కోసం ఎదురుచూస్తున్న విరాట్ చిరుతపులి వేగంతో 30 గజాల సర్కిల్‌కు పరుగెత్తాడు. బంతిని అందుకుని నేరుగా నాన్ స్ట్రైకర్ ఎండ్‌కి గురిపెట్టాడు. బంతి నేరుగా వికెట్‌ను తాకింది. సకాలంలో క్రీజులోకి రాలేక శశాంక్ సింగ్ రనౌట్ అయ్యాడు. శశాంక్ సింగ్ 19 బంతుల్లో 4 ఫోర్లు, రెండు సిక్సర్లతో 37 పరుగులు చేసి రనౌట్ అయ్యాడు. ఈ రనౌట్ ఆటను మలుపు తిప్పింది. %=జదీ% విజయపథం మరింత సుగమమైంది. దీంతో కోహ్లీ అద్భుత రనౌట్ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఐపీఎల్ 2024లో విరాట్ కోహ్లీ 153.51 స్ట్రైక్ రేట్‌తో 12 మ్యాచ్‌ల్లో 634 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఐదు అర్ధసెంచరీలు ఉన్నాయి. ఆరెంజ్ క్యాప్ రేసులో అగ్రస్థానంలో ఉన్నాడు. %=జదీ% 12 మ్యాచ్‌ల్లో 10 పాయింట్లతో పాయింట్ల పట్టికలో ఏడో స్థానంలో ఉంది. బెంగళూరుకు ఇంకా రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ప్లేఆఫ్స్‌లోకి ప్రవేశించాలంటే, ఈ రెండు మ్యాచ్‌లు తప్పనిసరిగా గెలవాలి. ఇతర జట్ల ఫలితాలు %=జదీ%కి అనుకూలంగా ఉండాలి.

# మహారాజాతో సై అంటే సై..

## 30 ఎయిర్ బస్ వైడ్ బాడీ విమానాల కొనుగోలుకు ఇండిగో ఆర్డర్




దేశీయ పౌర విమానయాన రంగంలో ఎయిర్ లైన్స్ మధ్య పోటీ మొదలైంది. టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియాతో పోటీ పడేందుకు ఇండిగో ముందుకు వచ్చింది. గతేడాది ఒకేసారి ఎయిర్ బస్ నుంచి 500 విమానాల కొనుగోలుకు ఆర్డర్ పెట్టడంతో చరిత్ర నెలకొల్పింది. తాజాగా మరో 30 వైడ్ బాడీ విమానాల కోసం ఎయిర్ బస్ కు ఆర్డర్ పెట్టింది. తద్వారా టాటా సన్స్ ఆధీనంలోని ఎయిర్ ఇండియాకు గట్టి పోటీ ఇవ్వడానికి సిద్ధమైంది. వైడ్ బాడీ విమానాల కొనుగోలు చారిత్రాత్మక క్షణం అని ఇండిగో సీఈఓ పీటర్ ఎల్బర్స్ పేర్కొన్నారు. కొత్త విమానాల కొనుగోలుతోపాటు భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మరో 70 ఎయిర్ బస్ ఏ350 విమానాల కొనుగోలు హక్కులు పొందామన్నారు. ఈ విమానాల కొనుగోలుతో ప్రపంచంలోని ప్రధాన గమ్యస్థానాలకు మెట్రో నగరాలను అనుసంధానిస్తామని ఇండిగో తెలిపింది.ప్రస్తుతం 350కి పైగా నారో బాడీ విమానాలు నడుపుతున్న ఇండిగో.. టర్కిష్ ఎయిర్ లైన్స్ వద్ద బోయింగ్ 777 విమానాలను లీజుకు తీసుకుని నడుపుతున్నది. దేశంలో ప్రస్తుతం ఎయిర్ ఇండియా మాత్రమే ఏ350 విమానాలు కలిగి ఉంది. ఎయిర్ ఇండియా, విస్తారా ఎయిర్ లైన్స్.. వైడ్ బాడీ విమానాలు నడుపుతుండగా, స్పైస్ జెట్ కొన్ని విమానాలను లీజుకు తీసుకుని నడుపుతున్నది. ఈ తరుణంలో అంతర్జాతీయంగా తన ఉనికిని విస్తరించేందుకు ఎయిర్ బస్ నుంచి మరో 30 ఏ350-900 విమానాలను కొనుగోలు చేసేందుకు ఆర్డర్ పెట్టింది. 2027 నుంచి ఈ విమానాల డెలివరీ ప్రారంభం అవుతుంది.

# రియల్‌మీ నుంచి నార్జో 70 సిరీస్ ఫోన్లు

## రూ.11,999 నుంచి షురూ..!





70 ఎ ప్రముఖ చైనా స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ రియల్‌మీ తన రియల్‌మీ నార్జో 70 సిరీస్ ఫోన్లను భారత్ మార్కెట్లో ఆవిష్కరించింది. ఈ సిరీస్ ఫోన్లలో రియల్‌మీ నార్జో 70 5జీ, రియల్‌మీ నార్జో 70ఎక్స్ 5జీ ఫోన్లు ఉన్నాయి. రెండు ఫోన్లలోనూ 45వాట్ల ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ, 50-మెగా పిక్సెల్ మెయిన్ కెమెరా ఉంటాయి. రెండు ఫోన్లూ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ రియల్‌మీ యూఐ 5.0 ఓఎస్ వర్షన్‌పై పని చేస్తాయి. రెండు ఫోన్లకూ ఐపీ54 రేటెడ్ రెసిస్టెన్స్ ఉంటది. రెండు కలర్ ఆప్షన్లు, రెండు ర్యామ్ స్టోరేజీ ఆప్షన్లలో లభిస్తాయి. **రియల్‌మీ నార్జో 70 5జీ స్పెషిఫికేషన్స్ ఇలా**

రియల్‌మీ నార్జో 70 5జీ ఫోన్ 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.14,999, 8జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.15,999లకు లభిస్తాయి. మరోవైపు రియల్‌మీ నార్జో 70ఎక్స్ 5జీ ఫోన్ 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.10,999, 6జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.11,999లకు లభిస్తాయి. రెండు ఫోన్లూ ఫారెస్ట్ గ్రీన్, ఐస్ బ్లూ కలర్ ఆప్షన్లలో లభిస్తుంది.రియల్‌మీ నార్జో 70 5జీ ఫోన్ ఆండ్రాయిడ్ 14 బేస్డ్ రియల్‌మీ యూఐ 5.0 స్కిన్ ఓఎస్ వర్షన్ పై పని చేస్తుంది. మూడేండ్లు సెక్యూరిటీ అప్ డేట్స్, రెండేండ్లు సెక్యూరిటీ అప్ డేట్స్ అందిస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేట్, 240 టచ్ శాంప్లింగ్ రేటుతో 6.67 అంగుళాల ఫుల్ హెచ్డీ ం (1080ఐ2400 పిక్సెల్స్) అమోలెడ్ డిస్ ప్లే ఉంటది. 1200 నిట్స్ పీక్ బ్రైట్ నెస్ కలిగి ఉంటుంది. 6ఎన్ఎం మీడియాటెక్ డైమెన్సిటీ 7050 5జీ ఎస్వోసీ చిప్ సెట్ విత్ ఆర్మ్ మాలీ జీ68 జీపీయూ ఉంటది. డైనమిక్ ర్యామ్ ఫీచర్ తో వస్తున్న ఈ ఫోన్ లో 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 2-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 16-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటది. 128 జీబీ ఇన్ బిల్ట్ స్టోరేజీ కెపాసిటీ గల ఈ ఫోన్ లో ఒక టిగా బైట్ వరకూ స్టోరేజీ కెపాసిటీ పెంచుకోవచ్చు. రియల్‌మీ నార్జో 70 5జీ ఫోన్ 5జీ, వై-ఫై, బ్లూటూత్ 5.2 కనెక్టివిటీ కలిగి ఉంటుంది. బయో మెట్రిక్ అథంటికేషన్ కోసం ఇన్ డిస్ ప్లే ఫింగర్ ప్రింట్ సెన్సర్ ఉంటది. డ్యుయల్ స్టీరియో స్పీకర్స్ విత్ హీ-రెస్ ఆడియో సర్టిఫికేషన్, రెయిన్ వాటర్ స్మార్ట్ టచ్ ఫీచర్ ఉంటాయి. రియల్‌మీ నార్జో 70 5జీ ఫోన్ 45వాట్ల సూపర్ వూక్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. బ్యాటరీ సింగిల్ చార్జింగ్ తో 518 గంటల పాటు స్టాండ్ బైగా ఉంటుంది. 61 నిమిషాల్లో 100 శాతం చార్జింగ్ అవుతుంది. **రియల్‌మీ నార్జో 70ఎక్స్ 5జీ ఫీచర్లు ఇలా**

రియల్‌మీ నార్జో 70ఎక్స్ 5జీ ఫోన్ 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటు, 240 టచ్ శాంప్లింగ్ రేట్‌తోపాటు 6.72 అంగుళాల ఫుల్ హెచ్డీం (1080ఐ2400 పిక్సెల్స్) ఎల్‌సీడీ డిస్ ప్లే,

# ఏటా 25 లక్షల కార్ల తయారీ

### భారత్‌లో హ్యుండాయ్ టార్గెట్.. ఇవీ కారణాలు..!




దక్షిణ కొరియా ఆటో దిగ్గజం హ్యుండాయ్ మోటార్ గ్రూప్.. భారత్‌లో ఏటా 15 లక్షల యూనిట్ల కార్లు ఉత్పత్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించుకున్నది. భారత్‌లో హ్యుండాయ్, కియా ఇండియా మోడల్ కార్ల ఉత్పత్తి పెంచాలని నిర్ణయించినట్లు హ్యుండాయ్ మోటార్ గ్రూప్ ప్రతినిధి యుయిసున్ చుంగ్ చెప్పారు. తమ కంపెనీ మరిన్ని ఈవీ కార్లను విడుదల చేయాలని యోచిస్తున్నదన్నారు. భారత్‌లో తయారయ్యే కార్లను పొరుగు దేశాలకు ఎగుమతి చేయాలని యోచిస్తున్నట్లు తెలిపారు.గతేడాది జనరల్ మోటార్స్ నుంచి కొనుగోలు చేసిన పుణె ప్లాంట్ నుంచి ఈ ఏడాది ద్వితీయార్థంలో ఉత్పత్తి ప్రారంభించనున్నది. ఈ యూనిట్ లో ఏ కంపెనీ అయినా ఏటా రెండు లక్షల కంటే ఎక్కువ కార్లు తయారు చేయ గల సామర్థ్యం ఉంటది. చెన్నై హ్యుండాయ్ యూనిట్ కలుపుకుంటే ఏటా 10 లక్షల పై చిలుకు కార్లను ఉత్పత్తి చేస్తుంది. కియా ఇండియా కార్ల ఉత్పత్తి 4.31 లక్షల యూనిట్లకు పెంచడానికి ప్లాన్ రూపొందించింది.

# పగ..ప్రతీకారం..కృష్ణమ్మ మూవీ





జయాపజయాలతో సంబంధం లేకుండా వైవిధ్యభరితమైన కథలతో ప్రేక్షకుల్ని అలరించే ప్రయత్నం చేస్తున్నారు సత్యదేవ్. కానీ, కొన్నాళ్లుగా ఆయన నుంచి వచ్చిన ఏ సినిమా హిట్టు మాట వినిపించలేకపోయింది. దీంతో ఈసారి విజయమే లక్ష్యంగా 'కృష్ణమ్మ'తో బాక్సాఫీస్ బరిలో అడుగు పెట్టారు. దీనికి ప్రముఖ దర్శకుడు కొరటాల శివ సమర్పకుడిగా వ్యవహరిస్తుండటం.. పాటలు, ప్రచార చిత్రాలు ఆకట్టుకునేలా ఉండటంతో ప్రేక్షకుల చూపు ఈ సినిమాపై పడింది. అనాథలైన భద్ర (సత్యదేవ్), శివ (కృష్ణ బూరుగుల), కోటి (లక్ష్మణ్ మీసాల) చిన్నప్పటి నుంచి ప్రాణ స్నేహితులు. చిన్నతనంలోనే జైలు జీవితం గడిపిన శివ బయటకొచ్చాక ప్రింటింగ్ ప్రెస్ పెట్టుకుని జీవనం సాగిస్తుంటాడు. భద్ర, కోటి మాత్రం గంజాయి స్మగ్లింగ్ చేసి పొట్ట నింపుకొంటుంటారు. వీళ్లంతా తమకంటూ ఓ కుటుంబం ఉండాలని ఆశ పడతారు. ఈ క్రమంలోనే మీనా తో శివ ప్రేమలో పడతాడు. ఆమె భద్రకు రాఖీ కట్టడంతో తనూ ఆమెను సొంత చెల్లిగా చూడటం మొదలు పెడతాడు. ఆ తర్వాత స్మగ్లింగ్ వంటి తప్పుడు పనులు మానేసి ఆటో నడుపుతూ సొంత కాళ్లపై నిలబడే ప్రయత్నం చేస్తాడు భద్ర. అయితే ఓసారి మీనా తల్లి ఆపరేషన్‌కు రూ. 2లక్షలు అవసరమైతే.. ఆ డబ్బు సంపాదించడం కోసం భద్ర, శివ, కోటి తప్పనిసరి పరిస్థితుల్లో గంజాయి స్మగ్లింగ్ చేయడానికి సిద్ధపడతారు. అలా వాళ్లు పాడేరు నుంచి వైజాగ్‌కు గంజాయి తీసుకొచ్చే క్రమంలో పోలీసులకు దొరికిపోతారు. సరిగ్గా అప్పుడే వాళ్లు అనుకోకుండా ఓ యువతి హత్యాచారం కేసులోనూ ఇరుక్కుంటారు. మరి ఆ తర్వాత ఏమైంది? ఆ హత్యాచారానికి గురైన అమ్మాయి ఎవరు? ఈ కేసు ఏమిటన్నది తెలియకుండానే దాన్ని భద్ర, కోటి, శివ తమపై వేసుకోవడానికి కారణమేంటి? కేసు గురించి తెలిశాక ఈ ముగ్గురు ఏం చేశారు? శివని పెళ్లి చేసుకోవాలని ఎదురు చూస్తున్న మీనా ఏమైంది? అన్నది సినిమా చూసి తెలుసుకోవాలి. స్నేహంతో ముడిపడి ఉన్న ప్రతీకార కథ ఇది. బలమైన భావోద్వేగాలతో రా రస్టిక్ కోణంలో సాగుతుంది. అయితే ఈ అసలు కథలోకి ప్రేక్షకుల్ని తీసుకెళ్లడానికి దర్శకుడు చాలా సమయమే తీసుకున్నాడు. ఒకరకంగా ప్రథమార్ధమంతా సాగతీత వ్యవహారమే. అడవిలో జరిగే ఓ హత్యతో సత్యదేవ్ పాత్రను పరిచయం చేస్తూ.. కథను ఆరంభించిన తీరు ఆసక్తిరేకెత్తిస్తుంది. ఆ తర్వాత భద్ర, శివ, కోటిల గతాన్ని చూపిస్తూ నెమ్మదిగా సినిమాని ముందుకు నడిపించాడు దర్శకుడు. వీళ్ల ముగ్గురి స్నేహం, మీనాతో శివ ప్రేమలో పడటం.. మొదట్లో వీళ్ల మధ్య జరిగే చిన్న చిన్న గొడవలు.. ఆఖరికి వాళ్లంతా ఓ కుటుంబంలా కలిసిపోవడం.. అంతా రొటీన్ వ్యవహారంలా సాగుతుంది. ఈ మధ్యలో హీరోకి ఓ చిన్న లవ్‌ట్రాక్ తగిలించే ప్రయత్నం చేశారు దర్శకుడు. కానీ, అదీ ఏమాత్రం మెప్పించదు. విరామానికి ముందు భద్ర తన మిత్రులతో కలిసి గంజాయి స్మగ్లింగ్‌కు సిద్ధమవడం.. దాన్ని తీసుకొచ్చే క్రమంలో పోలీసులకు దొరికిపోవడం.. అదే సమయంలో అనుకోకుండా ఓ హత్యాచారం కేసును తమపై వేసుకోవడంతో అసలు కథ మొదలవుతుంది. ఇక్కడి నుంచి ద్వితీయార్ధమంతా సీరియస్ టోన్‌లో సాగిపోతుంది. హత్యాచారానికి గురైన యువతి ఎవరన్నది తెలిశాక భద్ర, కోటి, శివ పోలీసులపై తిరగబడే సన్నివేశాలు ఆసక్తిరేకెత్తిస్తాయి. పోలీసులు వాళ్లని చిత్రహింసలకు గురి చేసి బలవంతంగా ఆ కేసును ఒప్పించే సీక్వెన్స్ 'జైభీమ్', 'విచారణ' చిత్రాల్ని గుర్తు చేస్తుంది. భద్ర, కోటి జైలు నుంచి బయటకు వచ్చాక చేసే వరుస హత్యలు థ్రిల్లింగ్‌గా ఉంటాయి. ముగింపు ఊహలకు తగ్గట్లుగా ఉన్నా.. పతాక సన్నివేశాలు భావోద్వేగభరితంగా అనిపిస్తాయి.

## సుహాస్ కొత్త సినిమా..గొర్రె పురాణం




టాలీవుడ్ టాలెంటెడ్ నటుడు సుహాస్ ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్నాడు. ఇటీవలే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్నవదనం సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. సరికొత్త కథా, కథనాలతో వచ్చిన ఈ రెండు సినిమాలు కూడా మంచి విజయాన్ని సాధించాయి. ఇప్పుడు మరో వినూత్న కథతో ఆడియన్స్ ముందుకు రానున్నాడు సుహాస్. అదే గొర్రె పురాణం. బాబీ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా నుండి తాజాగా టీజర్ విడుదల చేశారు మేకర్స్. వినూత్న కథతో వస్తున్న ఈ టీజర్ చాలా కొత్తగా ఉంది. ఇప్పుడొక మీకొక బ్రేకింగ్ న్యూస్.. ఒక గ్రామంలో రెండు వర్గాల మధ్య ఒక గొర్రె చిచ్చు పెట్టింది. అనే వాయిస్ ఓవర్ తో స్టార్ట్ అయ్యింది ఈ టీజర్. తరువాత.. ఆ గొర్రె మాది అంటే మాది అని అంటూ హిందూ, ముస్లింలు వాదించుకుంటారు. అలా చిన్నగా మొదలైన గొడవ గ్రామ సమస్యగా మారుతుంది. ఇక సుహాస్ జైల్లో ఖైదీలా కనిపించారు. మరి సుహాస్ కి ఆ గొర్రె పిల్లకి ఏమైనా సంబంధం ఉందా అనేది ఆసక్తికరంగా మారింది. ఈ టీజర్ తో సినిమాపై మంచి ఇంట్రెస్ట్ క్రియేట్ చేశారు. మరి మరో కొత్త కాన్సెప్ట్ తో వస్తున్న ఈ సినిమా ఎలాంటి విజయాన్నీ సాధిస్తుందో చూడాలి.

## రవితేజ వారసుడు మాధవ్ హీరోగా..మిస్టర్ ఇడియట్



మాస్ మహరాజ్ రవితేజ వారసుడు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా 'మిస్టర్ ఇడియట్' ఈ చిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జేజేఆర్ ఎంటర్‌టైన్మెంట్స్ పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జె జే ఆర్ రవిచంద్ ఈ సినిమాను నిర్మిస్తున్నారు. 'పెళ్లి సందడి' చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. తాజాగా శుక్రవారం 'మిస్టర్ ఇడియట్' చిత్రం టీజర్ ను రవితేజ సోషల్ మీడియా ద్వారా రిలీజ్ చేశారు. ఈ టీజర్ ను చూస్తే.. ధృవ ఫ్యాషన్ డిజైనింగ్ కాలేజీలో చదివే సత్య (హీరోయిన్ సిమ్రాన్ శర్మ) కాలేజ్ టాపర్. ఆమె డిజైన్ గీస్తే ది బెస్ట్ గా నిలవాల్సిందే. కాలేజ్ లో సత్య మెరిట్ ను బీట్ చేయడం ఎవరి వల్లా కాదు. అలాంటి టైమ్ లో కాలేజ్ లో అడుగు పెడతాడు హీరో (మాధవ్). సత్యను న గుణింతంతో పిలుస్తూ సరదాగా టీజ్ చేస్తుంటాడు. హీరోయిన్ ను హీరో గుణింతంతో ఎందుకు పిలుస్తున్నాడు? అల్లరిగా సాగే వీరి స్నేహం ప్రేమగా ఎలా మారింది ? అనేది టీజర్ లో ఇంట్రెస్టింగ్ గా చూపించారు. మాధవ్ రవితేజ లా ఎనర్జిటిక్ గా కనిపించాడు. స్టైలిష్ లుక్స్ తో పాటు పర్ ఫార్మెన్స్ లోనూ ఆకట్టుకున్నాడు. ప్రస్తుతం అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న 'మిస్టర్ ఇడియట్' సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది. రిలీజ్ డేట్ ను మేకర్స్ అనౌన్స్ చేయబోతున్నారు.

## బాలీవుడ్ గుర్తించడం లేదన్న జ్యోతిక



తాజాగా 'శ్రీకాంత్' సినిమాతో ప్రేక్షకుల ముందుకువచ్చి ఆకట్టుకున్నారు జ్యోతిక. తెలుగు, తమిళ భాషల్లో వరుస చిత్రాల్లో నటించిన ఆమె బాలీవుడ్‌లో మాత్రం 27 ఏళ్ల తర్వాత నటించారు. 1997లో జ్యోతిక నటించిన హిందీ చిత్రం విడుదలైంది. మళ్లీ ఇన్నేళ్ల తర్వాత 'సైతాన్' అనే సినిమాతో ఈ ఏడాది బీటౌన్ ప్రేక్షకులను పలకరించారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ లాంగ్ గ్యాప్ రావడానికి గల కారణాన్ని వివరించారు. 'తొలి చిత్రం ఫలితంపైనే మన కెరీర్ ఆధారపడి ఉంటుందని బలంగా నమ్ముతాను. నేను నటించిన మొదటి హిందీ సినిమా అనుకున్నంత స్థాయిలో ప్రేక్షకులను అలరించలేకపోయింది. దీంతో నాకు అక్కడ అవకాశాలు రాలేదు. దక్షిణాదిలో నేను నటించిన ఎన్నో సినిమాలు సూపర్ హిట్ అయ్యాయి. స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు పొందాను. అయినా.. బాలీవుడ్ నుంచి ఒక్క ఆఫర్ కూడా రాలేదు. ప్రేక్షకులు నన్ను దక్షిణాది నటిగానే గుర్తుంచుకున్నారు. అందుకే నాకూ బాలీవుడ్ చిత్రాల్లో నటించాలని ఆసక్తి లేదు' అని చెప్పారు. ప్రముఖ పారిశ్రామికవేత్త, బొల్లాంట్ ఇండస్ట్రీస్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ బొల్లా జీవితం ఆధారంగా తెరకెక్కిన 'శ్రీకాంత్'లో జ్యోతిక టీచర్ పాత్రలో కనిపించారు. సూర్య హీరోగా తెరకెక్కనున్న ఓ సినిమాలో జ్యోతిక నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. 'బెంగుళూరు డేస్' ఫేమ్ అంజలి మేనన్ ఆ చిత్రానికి దర్శకత్వం వహించనున్నట్లు తెలుస్తోంది. ఇటీవల జ్యోతిక దీనిగురించి మాట్లాడుతూ సరైన స్క్రిప్ట్ కోసం చర్చలు జరుపుతున్నామన్నారు. మంచి కథ ఉంటే సూర్యతో కచ్చితంగా కలిసి నటిస్తానని స్పష్టంచేశారు.

## తెలుగులో కన్నా మళయాలమే బెటర్

### సంయుక్త మీనన్



తెలుగు చిత్రసీమలోకి వచ్చిన కొంత కాలంలోనే విజయాలతో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు సంయుక్త. ప్రస్తుతం తెలుగుతోపాటు మలయాళ భాషల్లో వరుస సినిమాలతో అలరించేందుకు సిద్ధమయ్యారు. తాజాగా ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ టాలీవుడ్‌లో నటించాలంటే కష్టమన్నారు. 'మలయాళంతో పోలిస్తే తెలుగు సినిమాల్లో నటించాలంటే చాలా కష్టం. భాష రాకపోవడం ఒక కారణమైతే.. మేకప్ మరో కారణం. వినడానికి వింతగా ఉన్నా.. నా వరకు అది చాలా పెద్ద విషయం. మలయాళ సినిమాల్లో చేసేటప్పుడు మేకప్ వేసుకోవడం వెంటనే అయిపోతుంది. చాలా లైట్‌గా, సహజంగా వేస్తారు. యాక్టింగ్ చేసేటప్పుడు కూడా పూర్తి స్వేచ్ఛ ఉన్నట్లు అనిపిస్తుంది. కానీ, టాలీవుడ్‌లో స్వీయ జాగ్రత్తలు చాలా తీసుకోవాలి. తెరపై ఎలా కనిపిస్తామా.. అని ఎప్పుడూ చూసుకుంటూ ఉండాలి. ఎక్కువ మేకప్ వేస్తారు. షాట్ చేస్తున్నప్పుడు కూడా మేకప్‌ను చెక్ చేసుకోవాలి. ఇది సౌకర్యానికి పూర్తి విరుద్ధం. చర్మం, ముఖంపై ఏదో ఉన్నట్లు అనిపిస్తుంటుంది' అని చెప్పారు. ప్రస్తుతం ఆమె తెలుగులో నిఖిల్ 'స్వయంభూ'లో నటిస్తున్నారు. భరత్ కృష్ణమాచారి దర్శకత్వంలో ఇది రానుంది. సోషియో ఫాంటసీ చిత్రంగా అత్యంత భారీ బ్జడెట్‌తో రూపొందుతోంది. దీనితో పాటు శర్వానంద్‌తోనూ ఓ చిత్రంలో నటిస్తున్నారు. తాజాగా బెల్లంకొండ సాయి శ్రీనివాస్ హీరోగా మూన్ ÷న్ పిక్చర్స్ పతాకంపై రానున్న సినిమాలోనూ ఈమెను ఓకే చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ పనుల్లో ఉన్న ఈ సినిమా చిత్రీకరణ జూన్‌లో ప్రారంభం కానుంది.

## సెన్సార్ కంప్లీట్ చేసుకున్న నవదీప్ 'లవ్ మౌళి'.. రిలీజ్ ఎప్పుడంటే.?




టాలీవుడ్ నటుడు నవదీప్ చాలారోజుల తర్వాత నటిస్తున్న తాజా చిత్రం. 'లవ్ మౌళి' (%ూశీజవ వీశీబశ్రీఱ%). అవనీంద్ర ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. నైరా క్రియేషన్స్ మరియు శ్రీకర స్టూడియోస్ బ్యానర్స్‌తో కలిసి సి స్పేస్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. పంఖురి గిద్వానీ కథనాయికగా నటిస్తుంది. ఇప్పటికే ఈ సినిమా ప్రచార చిత్రాలు, ప్రమోషన్ కంటెంట్‌లో అందరిలోనూ సినిమా చూడాలనే ఆసక్తిని పెంచాయి. ఇటీవల సింగిల్ కట్ లేకుండా సెన్సారును పూర్తిచేసుకున్న ఈ చిత్రానికి సెన్సార్ సభ్యులు 'ఏ' సర్టిఫికెట్‌ను అందజేశారు. కాగా నిర్మాణానంతర పనులు తుదిదశకు చేరుకున్న ఈ చిత్రాన్ని జూన్ 7న విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది చిత్రయూనిట్.

## పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా భరత్‌రాజ్

### 'యేవమ్' నుంచి కొత్త లుక్ విడుదల

యువ నటుడు నవదీప్ తన సొంత నిర్మాణ సంస్థ సి-స్పేస్ ప్రొడక్షన్స్ పతాకంపై 'యేవమ్' అనే సినిమా నిర్మిస్తున్న విషయం తెలిసిందే. చాందిని చౌదరి ప్రధాన పాత్రలో వస్తున్న ఈ చిత్రంలో వశిష్ట సింహా, జైభారత్, ఆషురెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమాకు ప్రకాష్ దంతులూరి దర్శకత్వం వహిస్తుండగా.. నవదీప్, పవన్ గోపరాజు సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి చాందిని చౌదరితో పాటు ఆషురెడ్డి ఫస్ట్ లుక్‌లను విడుదల చేయగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రంలో మరో పవర్‌ఫుల్ పోలీస్ ఆఫీసర్‌గా అభిరామ్‌గా కనిపించనున్న భరత్‌రాజ్ లుక్‌ను విడుదల చేశారు మేకర్స్. పోలీస్ గెటప్‌లో గన్‌ను ఎయిమ్ చేస్తూ అతని లుక్ కనబడుతుంది.



## షూటింగ్ కంప్లీట్ చేసుకున్న ప్రియదర్శి 'డార్లింగ్'




బలగం ఫేమ్ టాలీవుడ్ యువ నటుడు ప్రియదర్శి, నభా నటేష్‌లు ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'డార్లింగ్'. ఈ సినిమాకు అశ్విన్ రామ్ దర్శకత్వం వహిస్తుండగా.. హనుమాన్ సినిమాతో బ్లాక్ బస్టర్‌ను అందుకున్న ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై కె. నిరంజన్ రెడ్డి నిర్మిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్ విడుదల చేసిన విషయం తెలిసిందే. ప్రేమించి పెళ్లి చేసుకున్న తరువాత భార్య చేతిలో కీలు బొమ్మగా మారిన భర్తల స్టోరీగా ఈ సినిమా రానున్నట్లు గ్లింప్స్ చూస్తే అర్ధమవుతుంది.

**Owner, Editor, Printed & Published :** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com